ఖుర్‌ఆన్. మన ప్రవక. వారి అనుచరులు మరియు మన మహాత్ముల విజ్ఞాన వాహకం

మాస పత్రిక

పైగామ్ ఎ హిదాయత్

(దైవసందేశం)

VOLUME 2 ISSUE 1 JANUARY 2014

సంపాదకులు

ముహమ్మద్ ఉమర్ పారూఖ్

పర్యవేక్షకులు

మౌలానా ముహమ్మద్ అబ్దుల్ ఖవీ సాహబ్

నాజిమ్. ఇదారా అదబియ్ ఉలూమ్

మెంబర్‌షిప్ రుసుము వివరాలు

సంచిక వెల - రూ 20/- సంవత్సర రుసుము - రూ 200/-

ఎకౌంట్ పేరు: MOHD ABDUL QAVI, ఎకౌంట్ నెంబర్: 035210011034204

బాంక్ మరియు బ్రాంచ్: ANDHRA BANK, MALAKPET BRANCH

నేను. ముహమ్మద్ అబ్దుల్ ఖవీ. పింట్ లైన్ పింటర్స్ నుండి ఈ పతికను ముదించి ఇదారా అదబియ్ ఉలూమ్ టస్. హైదరాబాదు తరుపున ప్రవేశ పెడుతునాను.

Published at:17-1-391/M/13, Khaja Bagh Colony, Saidabad, Hyderabad - 59. Phone: 040-24070681 Fax: 040-24071131: 7702234385

www.idara.info E-mail: paigamehidayath@yahoo.com

విషయ సూచిక

1.	సంపాదకీయం	ముహమ్మద్ అబ్దుల్ ఖవీ	3
2.	హదీసు పరిమళం	మౌలానా మంజూర్ నోమానీ రెహ్	9
3.	అల్లాహ్ యొక్క ప్రవచనాలు	ముఫ్తీ తకీ ఉస్మానీ సాహబ్	10
4.	మన ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వైద్య జ్ఞానం-10		13
5.	ఖుర్ఆన్-ఔన్నత్యం	ముహమ్మద్ అబ్దుల్ ఖవీ	14
6.	యాచించడం	ముహమ్మద్ అబుల్ ఖవీ	20
7.	ఇస్లామీ చరిత్ర-9		25
8.	పెళ్ళి-ఇస్లామీ పరిబాషలో	ముహమ్మద్ అబ్దుల్ ఖవీ	27
9.	దర్సె ఖుర్ఆన్	ముఫీ తకీ ఉస్మానీ సాహబ్	31
10.	అకాయిదె ఇస్లాం (ఉరూలో)		34
11.	జికిరె హబీబ్	ముహమ్మద్ అబుల్ ఖవీ	36

ఇప్పుడు చందా దారుల సులభంగా సంవత్సర రుసుమును ప్రింద ఇవ్వబడిన బాంకు ఖాతాలో జమ చేయవచ్చు

Name of the account holder: MOHD ABDUL QAVI

Name of the Bank & Branch: ANDHRA BANK, MALAKPET

Account Number: 035210011034204

ఉత్తర ప్రత్యుత్తరాల కొరకు చిరునామా

ముహమ్మద్ ఉమర్ ఫారూఖ్, 17-1-391/M/13, ఖాజా బాగ్ కాలనీ, సయీదాబాదు.

హైదరాబాదు - 500059. ఫోను నం. 7702234385

సంపాదకీయం

డిసెంబరు 29, 2013న మన విద్యాలయం అయిన మదరసా అష్రఫుల్ ఉలూమ్ హైదరాబాదులో 82 మంది క్రొత్తగా హాఫిజ్‌లు అయిన పిల్లలకు మరియు 49 ఇఫ్తా పూర్తి చేసిన ముఫ్తీలకు పట్టాలు అందించే స్నాతకోత్సవం జరిగింది. ఈ ప్రోగ్రామ్ కొరకు మౌలానా యహ్‌యా నోమానీ దామత్‌బరకాతుహుమ్, మొహతమిమ్, అల్ మఅదుల్ ఆలీ అద్దరసతుల్ ఇస్లామియ్యా, లఖ్నౌ గారు ముఖ్య అతిథిగా విచ్చేసారు. ఈ సంధర్భంగా మనందరి ప్రియతమ నాజిమ్, మౌలానా అబ్దుల్ ఖవీ మద్దజిల్లుహూ గారు స్నాతకోత్సవానికి విచ్చేసిన అతిథులను, తల్లిదండ్రులను, విధ్యార్థులను ఉద్దేశించి రెండు అతి ముఖ్యమైన సందేశాలు అందించారు. ఆ రెంటిలో నుండి ఈ నెల పైగామ్ ఎ హిదాయత్ యొక్క పాఠకుల కొరకు తెలుగులో అనువదించి ।చురించడం జరిగింది. ఆ సందేశం వారి మాటల్లోనే.....

ప్రతీ సంవత్సరం, వార్షికోత్సవానికి వచ్చే జనం ఎక్కువ అయినప్పుడు, ఈ మదరసాలో చదివే పిల్లలను మసీదులోకి గాని మదరసాలోకి గానీ పంపడం జరుగుతూ వచ్చింది. అతిథులకోసం చోటు ఇవ్వమని వాళ్ళకి నచ్చ చెప్పి, ఉత్సవ ప్రాంగణం నుండి లోనికి పంపించడం జరుగుతూ వచ్చింది. ఇలా చేయడం వల్ల పిల్లలు, గురువులను మరియు ఉత్సవానికి అతిథులుగా విచ్చేసే పెద్ద పెద్ద పండితులను చూడలేకపోతున్నామని విన్నవించుకున్నారు. అందువల్ల ఈ సంవత్సరపు వార్షికోత్సవంలో వీరిని ఇక్కడే కూర్చోబెట్టాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది. పిల్లలు! మిమ్ములను లోనికైతే పంపట్లేదు కాని అతిథుల గౌరవార్థం వారికి చోటు కల్పించే ఉద్దేశ్యంతో కొంచెం కొంచెం దగ్గరగా జరిగి కూర్చోండి. కష్టంగా ఉంటుంది, కొద్దిగా ఓపిక పట్టండి. ఇన్షాఅల్లాహ్ దీని వల్ల మనకు లాభాన్ని చేకూరుతుంది. ఇంకా ఆ వైపు ఎండగా ఉంది. కొంత సేపటికి నీడ వస్తుంది. స్టేజికి ఎడమ వైపు కూడా కొంత ఖాళీగా ఉంది. అక్కడ కూడా కూర్ోవచు।. అలా చేయడం వలన వెనుక ఉన్న వారికి కొంత చోటు లభిస్తుంది.

బిస్మిల్లాహిర్రహ్‌మానిర్రహీమ్. అల్హమ్‌దులిల్లాహి నహ్మదుహూ వ నసయీనుహూ వ నస్తగ్‌ఫిరుహూ వ నుత్‌మినుబిహీ వ నతవక్కలు అలైహ్. వ నౌజుబిల్లాహి మిన్ షురూరి అన్‌ఫుసినా వ సయ్యిఆతి ఆమాలినా, మన్‌యి యహ్‌దిహిల్లాహు ఫలా ముజిల్లలహ్ వమన్‌యి యుజ్‌లిల్లాహు వలా హాదియలహ్. వ నష్‌హదు అలా ఇలాహ ఇలలాహు వహ్‌దహూ లా

షరీకలహూ న నష్‌హదు అన్న సయ్యిదినా వ నబియ్యినా వ హబీబనా వ ఇమామనా వ మౌలానా ముహమ్మదన్ అబ్దుహూ వ రసూలహూ. సల్లల్లాహు తఆలా ఆలిహీ వ అస్‌హాబిహీ వ అజ్‌వాజిహ్ వ బారక తసీమన్ కసీరన్ కసీరా. అమ్మాబాద్.

గౌరవనీయులైన పండితులకి, పెద్దవారికి, స్నేహితులకి, శ్రేయోభిలాషలకి మరియు పెద్ద సంఖ్యలో పర్దా వెనుక కూర్చుని ఉన్న గౌరవనీయులైన అమ్మలకు మరియు తోబుట్టువులకు, అస్సలాము అలైకుమ్ వ రహ్మతుల్లాహి వ బరకాతుహూ.

అల్లాహ్ తాఆలా తన అమితమైన కరుణతో మనకు ఇచ్చిన కోటానుకోట్ల నియమత్‌లలో ముఖ్యమైనవి మరియు మహత్తరమైనవి, ఒకటి దివ్య గ్రంధమైన ఖర్‌ఆన్ ఎ కరీమ్ మరియు రెండవది ఆ వ్యక్తిత్వం, ఎవరి మనసుపైనైతే ఈ ఖుర్‌ఆన్ ఎ కరీమ్ అవతరించిందో అంటే ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారు.

ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారు వచ్చిన తరువాతనే దారి తప్పిపోయి నేరాలు, దారుణాల ఊబిలో కూరుకుపోయిన ఈ మానవత్వం, సరియైన దారి పై నడవసాగింది. లోకానికి తెలుసు, ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారు రాక ముందు, ఈ లోకంలో తూర్పు నుండి పడమర వరకు అల్లర్లతో రగిలిపోయి ఉంది. భూమి, నీరు, ఆకాశం అనే తారతమ్యం లేకుండా ప్రపంచం మొత్తం అల్లర్లతో నిండిపోయి ఉంది. మానవత్వం సిగ్గుతో తలెత్తుకోలేని పరిస్థితి నెలకొని ఉంది. వివరాలకి, ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారి జీవిత చరిత్రను చదవడం ద్వారా వారి పుట్టుకకు ముందు ప్రపంచంలో జరిగిన సంఘటలను తెలుసుకోవచ్చు. మన దేశానికి చెందిన పండితులు, మౌలానా అబుల్ హసన్ అలీ నద్వీ రహిమహుముల్లాహ్ గారు 'నబీ ఎ రెహ్మత్' అను పుస్తకాన్ని వ్రాసారు. అందులో మన ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారి జీవిత చరిత్రతో పాటు వారు రాక ముందు లోకంలో జరిగిన వాస్తవ సంఘటనలను చారిత్రక ఆధారాలతో సహా రచించారు.

ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారు పుట్టినప్పటి పరిస్థుతులను సరిగ్గా తెలుసుకోకుండా, మన ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారి మహోన్నతమైన వ్యక్తిత్వాన్ని అర్ధం చేసుకోవడం అసంభవం. ఆ పరిస్థుతులను తెలుసుకున్నాకే మనకు అర్ధం అవుతుంది, ప్రవక్త ముహమ్మద్ సలలాహు అలెహి వసలమ్ గారు ఎటువంటి పరిస్థుతులను ఎలా మార్చారన్న సంగతి.

మనందరిలో ।పవక ముహమద్ సలలాహు ఆలెహి వసలమ్ గారి పె ।పేమా

అభిమానాలు ఉన్నాయి. కానీ, ఈ ప్రేమాభిమానాలు మన మనసులో ఒక సాంప్రదాయంగానో లేక చట్టానికి లోబడో ఉన్నాయి. వాస్తవంగా చెప్పాలంటే, మనలో మరియు మన మనసులలో ప్రవక్త సల్లలాహు అలైహి వసల్లమ్ గారి నిజమైన ప్రేమాభిమానాలు పుట్టనేలేదని చెప్పాలి. గౌరవాభిమానాలు సరియైన రీతిలో పుటాలంటే వారి గురించి తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

ఆలోచించండి. వారి గురించి సరిగ్గా తెలుసుకోకుండా. నిజమైన గౌరవ ప్రేమాభిమానాలు ఎలా పుడతాయి?

ఒకరకంగా చెప్పాలంటే, చట్టరీత్యా వారు మన ప్రవక్త, అందుకనే వారిపై గౌరవ ప్రేమాభిమానాలు కూడా చట్టరీతిగానే ఉన్నాయి. వాస్తవమైన గౌరవాభిమానాలు మనలో ఉండాలనుకుంటే, ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారి వ్యక్తిత్వాన్ని గురించి తప్పక తెలుసుకోవాలి. ఎప్పుడైతే మనము ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారి గురించి, వారి జీవిత చరిత్ర గురించి, వారి ఆచరణల గురించి, వారి ఆహ్వానాన్ని గురించి, వారి త్యాగాన్ని గురించి, తోటి వారితో వారి కొనసాగించిన అనుబంధాన్ని గురించి తెలుసుకున్నరోజు, ఇన్షాఅల్లాహ్, మనము వారి గురించి సరిగ్గా తెలుసుకో –గలుగుతాము. అలా తెలుసుకున్నరోజు వారి పై వాస్తవమైన గౌరవాభిమానాలు కూడా వాటంతట అవే పుడతాయి. మరియు, ఎవరి మనసులోనైతే ఒక వ్యక్తి పై గౌరవ ప్రేమాభిమానాలు ఉంటాయో. అతడు ఆ వ్యక్తి యొక్క అవిదేయుడు. నమ్మకద్రోహి ఎన్నటికీ కాలేడు.

ముఖ్యంగా ఇక్కడ తెలుసుకోవలసింది ఏమనగా, విశ్వాసులకు ఉండవలసిన అతిముఖ్యమైన అవసరం 'ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారి పరిజ్ఞానం'. ఇమామ్ ఇబ్నె ఖయ్యిమ్ రెహ్మతుల్లాహి అలైహి గారు, తాను రచించిన ఒక పుస్తకంలో ఇలా పేర్కొన్నారు 'మానవాళికి ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారి పరిజ్ఞానం అంటే వారి గురించి తెలుసుకోవడం ఎంతగా అవసరమంటే కళ్ళకు చూపు ఎంత అవసరమో అంత కంటే ఎక్కువ అవసరము'. అంతే కాక 'శరీరానికి జీవం ఎంత ముఖ్యమో, ఈ ఉమ్మత్‌కు ఆఖరి ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసలమ్ గారి గురించి తెలుసుకోవడం అంత కంటే ముఖ్యము' అని తెలిపారు.

ఇంకా, ప్రపంచంలోని పరిస్థుతులు ఎంత విషమంగా తయారయినా సరే మరియు ఎంతటి బలమైన వ్యతిరేక పవనాలు వీచినా సరే, ప్రవక్త సల్లల్లాహు అలైహి వసలమ్ గారితో మన అనుబందం సరిగా ఉంటే కనుక పరిసుతులకు మనం

భయపడాల్సిన అవసరం లేదు. ఎటువంటి పరిస్థుతులనైనా సరి దిద్దవచ్చు. అల్లాహ్, తన కరుణాకటాక్షాలతో పరిస్థుతులను మనకు అనుకూలంగా మార్చివేస్తారు' అని కూడా పేర్కొన్నారు. ఇంకా, 'ఇప్పుడు నేను ఈ ప్రపంచంలోని పరిస్థుతులను మారుతుండడాన్ని చూస్తున్నాను. ఇక ఈ పరిస్థుతులను తిరిగి అల్లాహ్ మెచ్చిన పరిస్థుతులుగా మార్చాలంటే ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారి జీవిత చరిత్ర మరియు వారి ఆచరణలను మరియు వారి బోధనలను మానవాళి వద్దకు చేర్చడమే, అని నా మనఃసాక్షి నమ్ముతాను. ఇదే విషయం వెల్లడించడానికి నేను జాదుల్ మఆద్ ఫీ హదియు ఖైరుల్ ఇబాద్ ఫీ హద్యి ఖైరిల్ ఇబాద్ అనే ఈ పుసకాని, ఆదారాలతో సహా రాస్తున్నాను' అని కూడా పేర్కొన్నారు.

ఓ నా సహోదరులారా! ఒక్క మాట, ఈ యొక్క స్నాతకోత్సవము యొక్క వేదిక నుండి మా యొక్క విద్యాలయం తరుపున సందేశం రూపంలో ఇక్కడ ఉన్న అభిమానులకు మరియు ఈ మదరసాతో ఉన్న అనుబంధం వల్ల వచ్చిన వారికి, పిల్లల యొక్క తల్లిదండ్రులకు, మహిళలతో చెప్పదలచినది ఏమనగా 'మనము ఉత్తీర్ణులు అవ్వాలన్నా లేక ఈ లోకంలో ప్రస్తుతమున్న కఠినమైన మరియు మభ్య పెట్టే పరిస్థుతుల నుండి మనను మరియు మనలో ఉన్న విశ్వాసాన్ని కాపాడుకుంటూ మరణానంతరం సమాధి వరకు క్షేమంగా తీసుకువెళ్ళాలన్నా, మనందరి ఇమామునా మౌలానా ఖుద్వతునా హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసలమ్ గారి పె మనఃసాకిగా గౌరవ పేమాభిమానాలు ఉండి తీరాల్సిందే.

ప్రేమ పేరుతో రంగులు పులుముకుంటూ పిచ్చి గంతులు వేసేవారిలో నిజమైన ప్రేమాభిమానాలు ఉండవు. ప్రేమ పేరుతో ఊళ్ళని రంగులుతో అల్లిన వారు మరియు ఊళ్ళని వెలుతుర్లతో నింపేవారు తమ మనసుని నూర్‌తో నింపుకోలేరు. మనసులో నూర్ అంటే వెలుగు, ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారితో నిజమైన అనుబంధం కలిగి ఉంటేనే పుడుతుంది. నిజమైన ప్రేమాభిమానాలతోనే మనస్సులు వెలుగుతాయి. అదే, నిజమైన ఈ నూర్ అంటే వెలుగు లేనిచో ప్రపంచం మొత్తాన్ని వెలుగులతో నింపినా ఏమి లాభం ఉండదు. ఈ ప్రపంచాన్ని వెలుగులతో నింపితే ఏమి లాభం?

ఎప్పుడైతే మనము మన సమాధులలో ఒంటరిగా ఉంటామో, అప్పుడు వెలుగు అవసరం పడుతుంది. ఆ సమాధిలో ఒంటరిగానే ఉండాల్సి వస్తుంది. అక్కడ చిమ్మ చీకటిగా ఉంటుంది. ఒక వైపు భయం, వణుకు అన్నీ కలుగుతూ ఉంటాయి. అప్పుడు దెవ దూత మన ముందుకు వచి, ప్రవక సలలాహు అలైహి వసలమ్ గారి వెపు

చూపుతూ 'వీరు ఎవరు?' అని అడుతాడు. ఆ సమయంలో అవసరమౌతుంది, ఒక వెలుగు. ఆ వెలుగే 'ప్రవక్త గారి ప్రేమాభిమానాల వల్ల పుట్టే వెలుగు'. ఆ వెలుగు మన మనసుల లోపల ఉంటే మనము ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారిని గుర్తించగలుగుతాము. ఆ వెలుగే లేక పోతే ।పవక సలలాహు అలెహి వసలమ్ గారిని గుర్తుపట్టలేము. ఇవి ఒట్టి మాటలు కావు.

హదీసులో ఇలా చెప్పబడి ఉంది, 'కొందరు అదృష్టవంతులు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారిని గుర్తించగలుగుతారు. మరి కొందరు దురదృష్టవంతులు, గుర్తించలేక తమ దుదృష్టం పై ఏడుస్తూ పెడబొబ్బలు పెడుతూ ఉంటారు. ఇక్కడ ఒక విషయం గుర్తుంచుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది. అది ఏమిటంటే, మనస్సులో వెలుగు లేని కారణంగా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారిని గుర్తుపట్టలేని దౌర్భాగ్యులు, ఇహలోకంలో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారి గురించి తెలుసే ఉంటారు. కానీ సమాధులలో దైవదూతలు అడిగినప్పుడు మాత్రం చెప్పలేకపోతారు.

హ।జ్రత్ యూసుఫ్ సాహబ్ కాంధల్వీ రెహ్మతుల్లాహి అలైహి గారు ఇలా చెబుతూ ఉంటారు, 'ఈ లోకంలో నాలుక యొక్క సంబంధం పరిజ్ఞానంతో కూడుకుని ఉంటుంది. దేని జ్ఞానం అయితే ఉందో దాని గురించి చెబుతూ ఉంటాము. అదే, సమాధిలో నాలుక యొక్క బంధం ఆ వ్యక్తి ఇహలోకంలో చేసి వచ్చిన ఆచరణలతో ముడివేయబడుతుంది. అంటే వేటిపై ఆచరించేవాడో దాని గురించి చెబుతాడు మరియు దేనినెతే ఆచరించలేదో దాని గురించి చెప।లేడు'.

ఖర్ఆన్‌లో ఇలా చెప్పబడి ఉంది,

'వమన్ఁ యుతియిల్లాహ వ ర్రసూల, ఫ ఉలాయిక మఅల్లజీన అన్ అమల్లాహు అలైహిమ్ మిన్నన్ననబియీ్యన వస్ సిదీకీన వష్ షుహదాఇ వస్ సాలిహీన వ హసున ఉలాయిక రపీకా.

وَمَنْ يُّطِعِ اللّٰهَ وَالرَّسُوْلَ فَاُولٰٓئِكَ مَعَ الَّذِيْنَ
اَنْعَمَ اللّٰهُ عَلَيْهِمْ مِّنَ النَّبِيّٖنَ وَالصِّدِّيْقِيْنَ
وَالشُّهَدَآءِ وَالصّٰلِحِيْنَ ۚ وَحَسُنَ اُولٰٓئِكَ رَفِيْقًا ۝

అంటే 'మనము అల్లాహ్ మరియు ప్రవక్తలకు విధేయులై ఉంటే, అల్లాహ్ తన అనుగ్రహంతో మనను ।పవకలతో, సత్యవంతులతో మరియు ఇసాం కోసం ।పాణాల

అర్పించిన అమర వీరులతో మరియు పుణ్యాత్ములతో ఉంచుతారు. మరియు అలాంటి వారితో కలిసి ఉండడం ఎంతో ఉత్తమమైనది' అని అర్థం.

అందుకే, ఈ స్నాతకోత్సవానికి వచ్చేసిన ప్రతీ మగ మరియు ఆడవారు వెళ్ళేటప్పుడు తమతో పాటూ ఈ సందేశాన్ని తీసుకువెళ్ళవలసిందిగా కోరుతున్నాను–మన పై విధి చేయబడిన ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారి హక్కులను తూ.చా తప్పకుండా పాటించాలి. ఆ హక్కులు నాలుగు. 'ఎవరైతే వారిని విశ్వసించారో, మరియు వారి పై గౌరవ మర్యాదలు చూపారో, ఎవరైతే వారి యొక్క ధర్మం కొరకు సహాయసహకారాలు అందించారో మరియు ఎవరైతే వారి పై అవతరించిన నూర్ అంటే ఖుర్ఆన్ పై పూర్తిగా విశ్వసించి దాని ప్రకారం నడుచుకున్నారో, వీరే ఉత్తీర్ణులు అవుతారు. వీరు తప మరెవరినీ ఉతీరులు. అంతిమ విజయం పొందినవారు అని ఖుర్ఆన్ చెపలేదు.

ఓ అల్లాహ్! ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారి పై ఉండవలసిన నిజమైన ప్రేమ,గౌరవాభిమానాల వెలుగుతో మా అందరి మనసులను దేదీప్యమానంగా వెలిగేలా చేయి. అంతే కాక ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారి ఆచరణలను మనఃసాకిగా ఆచరించేలా మమలి దీవించండి. (ఆమీన్)

వస్సలామ్

పెగామె హిదాయత్ వ్యవస్థాపకులు మరియు పరవేకకులు

ముహమ్మద్ అబ్దుల్ ఖవీ

నాజిమ్. ఇదారా అషపల్ ఉలూమ్ టస్. హెదరాబాదు

ప్రియమైన పాఠకులారా, సంవత్సరపు చందా పూర్తయినవారు, దయ చేసి తమ చందాను మనీ ఆరర్ ద్వారా కానీ, లేక క్రింద ఇవ్వబడిన మా యొక బాంకు ఎకౌంట్‌లో జమచేయగలరు.

ఎకౌంటే పేరు: Mohd Abdul Qavi

ఎకౌంట్ నెంబరు మరియు బాంచి: 035210011034204, Andhra Bank, Malakpet Branch

హదీసు ఆణిముత్యాలు

మౌలానా మంజూర్ నోమానీ రెహ్మతుల్లాహి అలైహి

మనందరి ప్రభువైన అల్లాహ్ తఆలా తన ఆఖరు ప్రవక్త అయిన ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారికి అన్ని సుగుణాలను ప్రసాదించాడు. అంతే కాక మరే ఇతర ప్రవక్తలకు ఇవ్వనన్ని విశిష్టలను కటాక్షించి ఉన్నాడు. వాటిన్నటిలోకి విశిష్ఠమెనది సంపూరమెన దాసం గుణం. దీనినే అరబీలో **అబ్‌దియతె కామిలా** అని అంటారు.

అసలు **అబ్‌దియ్యత్** (దాస్యం) అంటే ఏమిటి?

అల్లాహ్‌నే ప్రభువుగా విశ్వసించి వారి సన్నిధిలో దీనంగా, అశక్తితో, అణుకువతో, నిస్సహాయుడిగా మరియు సమస్తమూ ఆ శక్తిమంతుని ఆధీనంలో ఉన్నాయని మరియు తాను కేవలం బికారినే అన్న వాస్తవాన్ని విశ్వసించడాన్నే అబ్‌దియ్యత్ అంటారు. ఈ గుణాన్ని సంపూర్ణంగా కలిగి ఉన్న ఒకే ఒక్క మానవ మాత్రుడు, మన ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారు. నిశ్చయంగా. వారే ఈ సమస మానవాళిలోకెలా ఉతములు మరియు ఉనుతమెన సానం కలవారు.

ఈ ప్రపంచంలో ఏ వస్తువైనా సరే, దాని వల్ల చివరకు లభించే దాని బట్టే అది లాభదాయకమో లేక నష్టదాయకమో అంటే నష్టాన్ని కలిగించేదా అని ఒక నిర్ణయానికి వస్తాము. ఉదాహరణకు, గుర్రాన్నే తీసుకోండి – అది స్వారీ చేయడానికి గానూ మరియు వేగంగా పరుగులు తీయడానికి సృష్టించబడినది. ఒక గుర్రాని వల్ల ఎంతవరకు దానిని సృష్టించిన ఉద్దేశ్యం పూర్తవుతుందన్న దాని బట్టి అది మేలు జాతి గుర్రమా లేక నాశిరకమా అని నిర్ధారించబడుతుంది. అలాగే ఆవులు మరియు గేదెలు. ఎని లీటర పాలు ఇసుంది అను దాని బటే అది ఏ కోవకు చెందినదో అని నిర్ధారిస్తారు.

అలాగే, 'నేను జిన్నులను మరియు మానవులను కేవలం మమ్ములను ఆరాధించడానికి మాత్రమే సృష్టించాము' అని మనందరి ప్రభువు మరియు ఈ అనంత లోకాల సృష్టికర్త అయిన అల్లాహ్ తన పవిత్ర గ్రంధమైన ఖుర్‌ఆన్‌లో పేర్కొన్నారు. అంటే మానవుని సృష్టి యొక్క అసలైన ఉద్దేశ్యం దైవదాస్యం అని అర్ధమౌతుంది. కనుక ఎవరైతే ఈ ఉద్దేశ్యంలో పరిపూర్ణతను సాధిస్తారో వారే మానవులలోకెల్లా ఉత్తములు అవుతారు. మన ప్రియమైన ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారిలో సంపూర్ణమైన దాస్యగుణం ఉండబట్టే వారు మానవులలో కెల్లా ఉత్తములు మరియు శ్రేష్టులైనారు. ఇది మనము అనుకున్నది కాదు. స్వయంగా మనందరి ప్రభువు మరియు సమస లోకాల పాలకుడు అయిన అలాహ్. తన ప్రవక గారి గురించి

Contd on Pg.No: 26

అల్లాహ్ యొక్క ప్రవచనాలు

ముఫ్తీ ముహమ్మద్ తకీ ఉస్మానీ సాహబ్

సూరతుల్ అఅ్లా سُورَةُ الأَعْلَى

ఈ సూరత్ మక్కీ అంటే మక్కాలో అవతరించింది. ఖుర్ఆన్‌లోని వరుస క్రమం ప్రకారం ఈ సూరహ్ 87వ ది. ఈ సూరత్‌లో 17 ఆయత్‌లు మరియు ఒక రుకూ ఉన్నాయి.

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ ○

బిస్మిల్లాహిర్ రెహ్మాన్ నిరహీమ్ అల్లాహ్ పేరుతో మొదలు పెడుతున్నాను ఎవరైతే కరుణించేవాడో. అమితమైన కరుణా సంబావం కలవాడో

سَبِّحِ اسْمَ رَبِّكَ الْاَعْلَى ①

1. సబిహిస్మ రొబ్బికల్ అఅ్లా నీ యొక్క ప్రభువును సుతించు. ఎవరైతే మహోన్నతుడో.

الَّذِىْ خَلَقَ فَسَوّٰى ②

2. అలజీ ఖలక ప సవ్వా ఎవరైతే మొత్తాన్ని సృష్టించాడో, మరయు (వాటిని) సరియైన రీతిలో సంపించాడో.

وَالَّذِىْ قَدَّرَ فَهَدٰى ③

3. వలజీ కదర ప హదా మరియు ఎవరైతే అన్నిటికీ వాటి వాటి ప్రత్యేకతలను ఇచ్చిఉన్నాడో, తరువాతి (వాటికి) దారి చూపించాడో,

(1) అల్లాహ్ తఆలా ఈ లోకంలో, ప్రతీ వస్తువుని మరియు జీవిని ఒక ప్రత్యేకతతో సంపించాడు. ఆ తరువాత. ఆ ప్రత్యేకతలతో ఈ లోకంలో జీవించే పదతులను కూడా నేర్పించాడు.

وَالَّذِىْٓ اَخْرَجَ الْمَرْعٰى ④

4. వలజీ అఖ్రజల్ మర్ఆ మరియు ఎవరైతే (భూమి నుండి) పచని చెటను తీసాడు (మొలిపింపజేసాడు)

فَجَعَلَهُ غُثَآءً أَحْوَىٰ ۝

5. వజఅలహూ గుసాఅన్ అహ్వా మరియు దానిని నలటి చెత్తా చెదారంగా మార్చి వేశాడు.

(2) ఇక్కడ చెప్పదలచించి ఏమిటంటే, ఈ లోకంలో సృష్టించబడినవి అన్నినూ తమకు అనుకూలించిన కొంత సమయం ఒక వెలుగు వెలిగిన తరువాత. అవి వెలుగును కోల్పోయి చివరకు అంతరించిపోతాయి.

سَنُقْرِئُكَ فَلَا تَنسَىٰٓ ۝

6. స నుక్‌రివుక వలా తన్‌సా (ఓ ప్రవక్తా!) మేము మీకు చదివిస్తాము. తిరిగి నీవు (ఖుర్‌ఆన్‌ను) మరిచిపోవు.

إِلَّا مَا شَآءَ ٱللَّهُ ۚ إِنَّهُۥ يَعْلَمُ ٱلْجَهْرَ وَمَا يَخْفَىٰ ۝

7. ఇల్లా మాషా అల్లాహ్. ఇన్నహూ యత్‌లముల్ జహ్‌ర వమా యఖ్‌పా. వాటి తప్ప, వేటినైతే అల్లాహ్ (మరిచిపోయేటు చేయాలనుకుంటాడో) కోరుకుంటాడో (3) , నిశ్చయంగా అతడు (అల్లాహ్), బయటకు కనిపించే వాటి గురించి మరియు దాగి ఉనవాటి గురించి సైతం తెలుసు.

(3) ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారికి, ఖుర్‌ఆన్‌లోని కొంత భాగం మర్చిపోతారేమో అన్న భయం వెంటాడుతూ ఉండేది. అల్లాహ్ తఆలా ఈ ఆయత్ ద్వారా, 'మిమ్ములను ఖుర్‌ఆన్ మర్చిపోయేలా చేయము' అని సమాధాన పరిచారు. అల్లాహ్ తఆలా రద్దు చేయదలచిన ఆదేశాలను మరిపోతే కనుక మరిపోవచు-ఎలాంటివంటే సూరహ్ బకరహ్ (106/2) లో వివరించబడినదో.

وَنُيَسِّرُكَ لِلْيُسْرَىٰ ۝

8. వ నుయసిరుక లిల్ యుస్‌రా మరియు మిమ్మల్ని సులవైన మార్గమున (మతమైన ఇస్లాం ప్రకారంగా) అనుసరించడాన్ని సులభతరం చేస్తాము(4)

(4) అల్లాహ్ తఆలా, ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారి ద్వారా ప్రసాదించిన మతము వ్యక్తిగతంగా చాలా సులువైనది. అంతే కాక, అటువంటి సులవైన మతమును అనుసరించడానికి. ఇంకా సులభతరం చేసాము అని చెప్పడం జరిగింది.

فَذَكِّرْ إِن نَّفَعَتِ ٱلذِّكْرَىٰ ۝

9. వ జకిర్ ఇన్ వఅతిజ్ జిక్‌రా అందుకే నీవు హితోపదేశం చేస్తూ ఉండు

(వారికి హితోపదేశం) లాభం చేకూరుసుందేమో.

سَيَذَّكَّرُ مَنْ يَّخْشٰى ﴿١٠﴾

10. స యజకరు మయ్ఁ యఖ్షా ఎవరైతే అల్లాహ్‌కు భయపడతాడో, కచితంగా అతడు హితోపదేశాని స్వీకరిసాడు.

وَيَتَجَنَّبُهَا الْاَشْقَى ﴿١١﴾

11. వ యత జనబుహల్ అష్కా మరియు వాటికి(హితోపదేశానికి) దూరంగా ఉ –ంటాడు. ఎవరెతే దుదుషవంతుడో.

الَّذِىْ يَصْلَى النَّارَ الْكُبْرٰى ﴿١٢﴾

12. అలజీ యస్‌లన్ నారల్ కుబ్రా వాళ్ళే భయంకరమైన అగిలో పవేసిసారు (పవేశింపబడతారు)

ثُمَّ لَا يَمُوْتُ فِيْهَا وَلَا يَحْيٰى ﴿١٣﴾

13. సుమ్మ లా యమూతు ఫీహా వలా యహ్యా ఆ అగిలో జీవంచదు మరియు చనిపోదు కూడా (5)

(5) అంటే జీవించి కూడా. జీవించడంలో ఉన సౌఖ్యాని పొందలేదు.

قَدْ اَفْلَحَ مَنْ تَزَكّٰى ﴿١٤﴾

14. కద్ అఫ్‌లహ మన్ఁ తజకా (చివరకు) వారే విజయం సాధిస్తారు, ఎవరెతే పవిత్రతను ఎన్నుకునారో(ఇసాం పకారం నడుచుకునారో).

وَذَكَرَ اسْمَ رَبِّهٖ فَصَلّٰى ﴿١٥﴾

15. వజకరస్మ రొబిహీ వసొలా మరియు తమ ప్రభువు నామాన్ని స్థుతించారో మరియు (వేళకు) నమాజులు ఆచరించారో.

بَلْ تُؤْثِرُوْنَ الْحَيٰوةَ الدُّنْيَا ﴿١٦﴾

16. బల్ తుఅర్‌సిరూనల్ హయాతద్ దునియా కానీ మీరు ఇహలోకపు జీవితానికి పాముఖ్యాని ఇసారు.

وَالْآخِرَةُ خَيْرٌ وَأَبْقَىٰ ﴿١٧﴾

17. వల్ ఆఖిరతు ఖెరువ్ఁ వ అబ్‌కా — కానీ, పరలోక జీవితమే (ఇహలోక జీవితానికంటే) ఉత్తమమైనది మరియు ఇంతకంటే (ఇహలోకపు జీవితం కంటే) శాశ్వతమైనది.

إِنَّ هَٰذَا لَفِي الصُّحُفِ الْأُولَىٰ ﴿١٨﴾

18. ఇన్ హాజా లపిస్ సుహుపిల్ ఊలా — ఈ విషయం, కచ్చితంగా, ఇంతకు ముందు వచ్చిన (పవిత్ర దివ్య) గ్రంథాలలోనూ ఉంది (వివరించబడి ఉంది)

صُحُفِ إِبْرَاهِيمَ وَمُوسَىٰ ﴿١٩﴾

19. సుహుపి ఇబాహీమ వ మూసా — (హజ్రత్) ఇబ్రాహీమ్ మరియు (హజ్రత్) మూసా (అలైహిస్సలామ్‌లకు ఇవ్వబడిన) యొక్క గ్రంథాలలో.

Contd. from Pg.No: 19 ఖురైష్ నె మౌకా గనీమత్ సమఝ్ కర్ కాబె కీ తామీర్ కెలియె ఉన్ లకడియోఁ కొ ఖరీద్ లియా. ఉసీ కష్తీ మెఁ ఏక్ మాహిర్ మేమార్ భీ మౌజూద్ థా. ఖురైష్ నె ఉసె భీ కామ్ పర్ ఆమాదా కర్ లియా. బస్తీ మెఁ ఏలాన్ కర్కె హలాల్ వ పాకీజా రకమ్ భీ జమా కర్ లీ. యె తమామ్ అస్‌బాబ్ తొ ముహయ్యా హొగయె మగర్ యె తష్‌వీష్ ఫిర్ భీ బాకీ థీ కె క్యా యె కామ్ అల్లాహ్ తఆలా కొ భీ మంజూర్ హై యా నహీఁ? కాఫీ సోచ్ విచార్ కె బాద్ ఆపస్ కె మషవరె సె బిల్ ఆఖిర్ ఉనొఁ నె తామీరె జదీద్ కా ఇరాదా కర్ లియా.

ఆఖరి పవక ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసలమ్ గారు మనకందించిన వైద్య జ్ఞానం – 11

మూడు ప్రక్రియలతో అనారోగ్యాలు నయమౌతాయి

హజ్రత్ ఇబ్నె అబ్బాస్ రజియల్లాహు అన్హు గారి నివేదిక ప్రకారం ప్రవక్త ముహ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారు ఇలా సెలవిచ్చారు, 'అనారోగ్యం మూడిటితో నయం అవుతుంది. 1) తేనె త్రాగడం వలన 2) పచ్‌నా తీసుకోవడం వలన 3) వాత పెట్టించు కోవడం వలన. కాని నేను నా ఉమత్‌ను వాత పెటించుకోవడాని వారిసాను. (అందుకే ఇసాం వాత పెటించుకోవడాన్ని నిషేదిస్తుంది).

బుఖరీ: 5680

ఖుర్ఆన్ - ఔన్నత్యం

మనమేమి చేసునాము –మనమేమి చేయాలి

మౌలానా ముహమ్మద్ అబుల్ ఖవీ

ముస్లిము సోదర సోదరీమణులకు ఒక విన్నపం,

మనకందరికీ తెలుసు, ఖుర్ఆన్ ఆల్లాహ్ యొక్క గ్రంధమని మరియు చాలా ఉన్నతమైన హోదా కలిగిన గొప్ప గ్రంధమని కకూడా తెలుసు. ఒకరి పలుకల హోదా ఆ పలికేవాని హోదాకు తగ్గట్టుగానే ఉంటాయి. ఎలాగైతే అల్లాహ్ అందరికంటే గప్పవాడు, పెద్దవాడు మరియు ఉన్నతమైన స్థానం కలవాడో, అలాగే వారి పవిత్ర గ్రంధమెన ఖుర్ఆన్ కూడా మిగిలిన గందాలకంటే గొప్పది మరియు ఉన్నత స్థానం కలిగి ఉన్నది.

అందువల్లనే మన ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారి ఈ ఉమ్మత్‌నకు చెందిన పండితులు మరియు జ్ఞానులు, ఖుర్ఆన్ యొక్క హక్కులను మనకు తెలియజేసారు. అంతేకాక ఆ హక్కులను పాటించకపోతే జరగబోయే విపరీతాలను కూడా తెలియజేసారు.

ఇమామ్ బైహకీ రెహ్మతుల్లాహి అలైహి గారు షోబతుల్ ఈమాన్ అనే పుస్తకంలో ఖుర్ఆన్‌కు సంభందించినవిగా 50 హక్కులను పేర్కొన్నారు మరియు వివరించారు. అంతేకాక, 'ఈ 50 హక్కులే కాకుండా ఇంకా మరిన్ని హక్కులు ఉండవచ్చు. దానిని నేను నిరాకరించను కూడా. నా మనసులో మెదిలిన 50 హక్కులను నేను ఇక్కడ పొందుపరిచాను. అంతే.' అని కూడా అన్నారు. ఇంతేకాక వారు రాసిన ప్రతీ హక్కునకు సాక్షంగా మన ప్రవక్త గారి హదీసులనో లేక సహాబా యొక్క జీవతాలలోని సంఘటలనో పొందిపరిచారు. పై ఒక్క విషయాన్ని సరిగ్గా గమనిస్తే మనకు అర్ధమవుతుంది, ఖుర్ఆన్ ఎంత గొప్ప గ్రంధమో మరియు ఆ గ్రంధాన్ని గౌరవించడం మరియు ఆ గ్రంధానికి సంబంధించిన హక్కులను కాపాడడం ఎంత ముఖ్యమో.

ఆ హక్కులలో ఒక ప్రముఖమైనది ఏమిటంటే, ఖుర్ఆన్‌ను గౌరవించడం. అంటే, ఖుర్ఆన్‌ను ఏ కాగితం పై రాయబడుతుందో లేక ముద్రించబడుతుందో ఆ కాగితాలను కూడా గౌరవించడం తప్పనిసరి. అలాగే ఖుర్ఆన్‌కు సంబందించిన ప్రతీ వస్తువును గౌరవించడం తప్పనిసరి. ఉదాహరణకు, ఆ గ్రంధాన్ని ఉంచడానికి పవిత్రమైన, పరిశుభ్రమైన మంచి బట్ట లేకు పెట్ట వంటివి ఉండడం మరియు ఒక శుభ్రమైన, ఎత్తైన ప్రదేశంలో ఉంచడం మరియు దుమ్ము ధూళి పడకుండా ఉంచడం మరియు పరిశుభ్రంగా లేకుండా దానిని ముట్టుకోకవడం (వజూ లేక పోతే వజూ చేసిగానీ ముట్టుకోడం మరియు నా పాకీగా ఉంటే గుసూల్ చేసి గానీ పట్టుకోవడం అన్న మాట), మరియు ఖుర్ఆన్‌ను పఠించేవాడు (చదివేవాడు) పవిత్రంగా ఉండడం మరియు చదువుతున్న పదేశం పవిత్రంగా, పరిశుభ్రంగా ఉండడం మరియు చదివేటపుడు సుగందాలను వాడడం

మరియు ఖుర్ఆన్‌కు సంబంధించిన చిరిగిపోయిన బట్టగానీ లేక వేలడి తెగిపోయిన వాటి దారాలు కానీ లేక ఆ గ్రంథము నుండి చిరిగిపోయిన కాగితాలను లేక పేజీలు గానీ అమితమైన గౌరవంగా ఒక మంచి, శుభమైన ప్రదేశంలో ఉంచడం మరియు ఎకడ పడితే అకడ వాయకపోవడం వంటివి.

విందుకు తగ్గట్టుగానే ఖుర్ఆన్‌లో, 'ఖుర్ఆన్ చాలా గొప్ప గ్రంథము. అది ఒక సురక్షితమైన పెద్ద గ్రంథంలో ఉన్నది. దానిని పవిత్రులు మరియు సుచీశుభ్రతలను కలిగి ఉన్న వారే ముట్టుకుంటారు' అని ప్రవచించబడి ఉంది. ఎప్పుడైతే ఖుర్ఆన్‌ను ఆకాశంలో ఉంచబడిందో అక్కడ కూడా ఒక్క పవిత్రులైన దైవదూతలు మాత్రమే ముట్టుకుంటారు అని చెప్పబడింది. ఇక్కడ ఒక విషయం అర్థం చేసుకోవాలి. ఆకాశాలలో ఒక్క దైవ దూతలు మాత్రమే ఉంటారు. అక్కడ అంతా పవిత్రమైన వాతావరణం మాత్రమే ఉంటుంది. అక్కడే ఇన్ని జాగ్రత్తలు తీసుకోవడం జరిగింది అంటే, ఈ లోకంలో మనము ఎంత జాగ్రత్త తీసుకోవాలి? ఎంత పవిత్రంగా ఉంచాలి మరియు ఎంతగా గౌరవించాలో మనకు అర్థమౌతుంది. ఎందుకంటే ఈ లోకంలో ఉండే మానవులు పరిశుభ్రంగా ఉంటారు మరితయ అపరిశుభ్రంగా కూడా ఉంటారు. అలాగే పవిత్రంగా మరియు అపవిత్రంగా కూడా ఉంటారు. పైన పేరొకన్న ఆయత్ ద్వారా, ఖుర్ఆన్‌ను ఎంతగా కాపాడడం జరిగిందో మరియు ఎంత పవిత్రంగా భద్రపరచడం జరిగిందో అన్న విషయం అర్థమౌతుంది. సమస్త లోకాల ప్రభువైన అల్లాహ్ తఆలా ఇన్ని ప్రమాణాలు పాటిస్తే, అల్ప ప్రాణులమైన మనము ఎలా...? అందుకే ఈ ఖుర్ఆన్‌ను అమితంగా గౌరవించాలి. మరియు ఆ గందానికి ఉన్న హొదాకు ఎటువంటి ఆటంకం కలగకుండా చూసుకోవాలి.

ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారు ఒకసారి ఇలా సెలవిచ్చారు, 'ఖుర్ఆన్‌ను శత్రువులు ఉన్న చోటకి తీసుకు వెళ్ళకు. దురదృష్టవసాత్తు, అది వారికి చిక్కవచ్చు'. అంటే శత్రువులు మన పై ఉన్న శత్రుత్వంతో ఖుర్ఆన్‌ను అగౌరవపరచవచ్చు. అలా, దానికి కారణం మనము అవుతాము. ఇప్పుడు మనము తెలుసుకోవలసిన మరియు ఆలోచించాల్సిన విషయము ఏమిటంటే, మన ఖుర్ఆన్‌ను అవిశ్వాసులు అగౌరచపరుస్తారేమోనన్న కారణంతో ఖుర్ఆన్ యొక్క గౌరవం మరియు హొదాని కాపాడమని ఆదేశించబడుతూ ఉంటే – విశ్వాసులమైన మన పై ఆ ఖుర్ఆన్ యొక్క హొదాను మరియు గౌరవాన్ని కాపాడాల్సిన భాద్యత ఎంతగా ఉంచబడిందో అర్థం చేసుకోవచ్చు. అలాగే ఈ విషయమై అలుసుగా ప్రవర్తిస్తే, ఎంత పెద్ద నేరమోగా పరిగణించబడుతుందో? మరియు ఆ పరిణామాలు ఎలా ఉంటాయో కూడా అరం చేసుకోవచ్చు.

ఒకసారి ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారు మూత్ర విసర్జన చేస్తుండగా ఒకతను ప్రవక్త గారికి సలామ్ చేసాడు. అప్పుడు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారు అతడికి సమాదానం చెపలేదు. తరువాత ఆ వ్యకితో. 'అలాంటి సమయంలో సలామ్ చేయవదు.

మరియు నీవు కనుక చేస్తే నేను సమాధానం ఇవ్వను' అని అన్నారు. ఇక్కడ ఆలోచించాల్సిన విషయం ఏమిటంటే, సలామ్‌లో అల్లాహ్ యొక్క నామం ఉండడం వల్ల అటువంటి సమయంలో సలామ్ చేయవద్దని వారించడం జరిగింది. అలాంటిది, అల్లాహ్ యొక్క వాక్కులైన ఖుర్‌ఆన్ పవక సలలాహు అలెహి వసలమ్ గారి దుపిలో ఎంతటి గౌరవుపదమెనది అయివుంటుంది?

ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారు తహజ్జుద్ నమాజు చదవడానికి నిద్ర లేస్తే, మొట్టమొదట వారు మిస్‌వాక్ (అంటే నోరు మరియు పళ్ళు) శుభ్రంగా తోముకునేవారు. ఇమామ్ బైహకీ రెహ్మతుల్లాహి అలైహి గారు పై సంఘటనను వివరిస్తూ, నమాజు మరియు ఖుర్‌ఆన్‌ను దృష్టిలో పెట్టుకునే–వాటి గౌరవారం–ుపవక సలలాహు అలెహివసలమ్ గారు మిస్‌వాక్ చేసేవారు. అని అన్నారు.

హజ్రత్ అలీ రజియల్లాహు అన్హు గారు (ఆ రోజుల్లో) ఖుర్‌ఆన్ రాసేవారితో ఇలా అన్నారు, ఖుర్‌ఆన్ యొక్క లిపిని స్పష్టంగా వ్రాయి. మరియు ఖుర్‌ఆన్ లోని పదాలను పెద్దవిగా అందరికీ అర్థమయ్యేలా వ్రాయి ఎలాగైతే అల్లాహ్ తన గ్రంథాన్ని అందరికోసం అవతరించారో. అంటే ఎలాగైతే దివ్య ఖుర్‌ఆన్, దాని అర్థం, పరమారం అనీ పవిుతమో అలాగే ఖుర్‌ఆన్‌తో పాటుగా మనము కూడా పవిత్రంగానే ఉండాలి.

కొంత కాలం ముందు బషర్ బిన్ హారిస్ రెహ్మతుల్లాహి అలైహ్ అని ఒక గొప్ప పుణ్యాత్ములు ఉండేవారు. మొదట్లో వారు చాలా చెడు అలవాట్లు కలగి ఉండేవారు. వారు పుణాత్ములు అవ్వడానికి కారణం 'ఖుర్‌ఆన్ యొక్క గౌరవానికి సంబంధించిన ఒక సంఘటనే.

ఒక రోజు దారిలో వెళుతుండగా బిస్మిల్లాహిర్రహ్మానిర్రహీమ్ అని రాసి ఉన్న ఒక కాగితం క్రింద పడి ఉండడాన్ని గమనించారు. వారికి ఆ మైకంలో కూడా ఖుర్‌ఆన్ యొక్క భాగం నేలపై పడి ఉండడాన్ని చూసి చాలా భాదపడ్డారు. వారు ఆకాశం వైపు ఆశ్చర్యంగా చూస్తూ, 'ఓ నా ప్రభువా! మీరు మహోన్నతులు, మరియు పేరు అత్యున్నతమైనది, ఆ పేరు ఉన్న కాగితం నేల పై పడి ఉంది' అని అన్నాడు మరియు ఆ కాగితం ముక్కను పైకి తీసి శుభ్రం చేసాడు. అత్తరు అమ్మే దుకాణానికి వెళ్ళి ఉన్నవాటిలో మంచి అత్తరు కొన్నాడు మరియు ఆ కాగితం ముక్కకు అత్తరు అద్దాడు మరియు తీసుకువెళ్ళి తన ఇంట్లోని గోడకు ఉను పగుళ్ళలో ఒక దాంట్లో పెట్టాడు. అదీ ఎవరికీ అందనంత ఎత్తున ఉన్న రంధ్రంలో పెట్టాడు.

అల్లాహ్ యొక్క పవిత్ర ఖుర్‌ఆన్ పై చూపిన గౌరవానికి, అల్లాహ్ తఆలా అతడి మనసునే మార్చివేశాడు. అక్కడి నుండి నేరుగా ఆ శకంలోని ఒక పెద్ద పుణ్యాత్ముని సన్నిధికి వెళ్ళాడు. వారు ఇతడిని చూస్తూనే, 'నీవు ఏ మంచి పని చేసావు? నాకు చెప్పు' అని అడిగారు. అప్పుడు ఇతడు అక్కడ ఉన్న వారి సమక్షంలో జరిగినదంతా వివరించాడు. తరువాత ఆ పుణాత్ములు ఇలా చెపుుకొచారు. 'రాతి నేకు ఒక కల వచింది. అందులో నాతో ఒకరు ఇలా

అన్నారు, 'అతడు నా పేరును గౌరవించాడు. నేను అతడిని ఇహలోకంలోనే కాదు పరలోకంలో కూడా అగౌరవపరచను".

హజ్రత్ తమీమ్ దారీ రజియల్లాహు తాలా అన్హు గారు తహజ్జుద్ నమాజు చదవాడికి ఉపకమించినప్పుడు ఉన్న వాటిలో అత్యుత్తమమైన కంబళి చుట్టుకుని నమాజు చదివేవారు.

హజ్రత్ కతాదా రజియల్లాహు తఆలా అన్హు ఇలా అనేవారు, 'ఎప్పటినుంచైతే నేను ఖుర్ఆన్ చదవడం మొదలు పెటాను. అపటి నుండి నేను వెలులిపాయ (లెహ్సన్) తినడం మాని వేసాను'.

హజ్రత్ అతా రెహ్మతుల్లాహి అలైహ్ గారు చెప్పారు, 'నువ్వెప్పుడైనా ఖుర్ఆన్ చదువుతున్నపుడు పకన ఉనవారు ఎవరెనా గాలి వదిలితే కనుక ఆ దురందం పోయేవరకు ఖుర్ఆన్ చదవకు.

జంబీ(ఎవరైతే అపవిత్రులో అంటే భార్యతో సంభోగం చేసిన తరువాత స్నానమాచరించలేదో) మరియు హాయిజా (నెలసరితో ఉన్న ఆడవారు) పవిత్ర స్నానం ఆచరించేవరకు ఖుర్ఆన్ను నోటితో ఉచ్ఛరించడానికి కూడా అనుమతిలేదు (ఇలాంటివారి నోట్లో ఎటువంటి అపవిత్రమైన పదార్ధం ఏమీ ఉండదు కానీ, అల్లాహ్ మనకు ఆ అనుమతి ఇవ్వలేదు). ఇక్కడ ఒక ముఖ్యమైన విషయాన్ని గురించి ఆలోచించాలి. అది ఏమిటంటే, పైకి కనపడని అపవిత్రత నుండే ఖుర్ఆన్ను దూరం ఉంచాలని ఆదేశిసే. కనపడే అపవితత మరియు అపరిశుభ్రత నుండి ఖుర్ఆన్ను ఎలా కాపాడాలి?

పైన పేర్కొన్నవన్నీ ఉదహారణకు చెప్పినవే. మన పూర్వీకులు, పుణ్యాత్ములు మరియు పండితులు, ఈ ఖుర్ఆనె కరీమ్ పై చూపిన గౌరవ మర్యాదలు మరియు వాటికి సంబంధించిన సంఘటనలను పేర్కొంటూపోతే ఒక పెద పుసకమే అవుతుంది. మనకు అరమయేటటు ఒక మాటలో చెప్పాలంటే,

ఖుర్ఆన్ వరకు వెళ్ళాల్సిన పనే లేదు. వారు ధర్మానికి సంబంధించిన చిన్న పుస్తకాన్ని కూడా అమితమైన గౌరవమర్యాదలతో చూసుకునేవారు. ఆ సంఘటనలు ప్రస్తావిస్తేనే ఇప్పటి జనం అతిసయోక్తితో వింటూ ఉంటారు. ఇవే ఇలా ఉంటే పవిత ఖుర్ఆన్నకు సంబందించిన సంమటలను వివరిసే.....!

ఇది క్రూరత్వం కాదా?

ఇప్పటి వరకు చెప్పుకున్నది ఒక ఎత్తయితే, ప్రస్తుతం విశ్వాసులమని చెప్పుకునే మనము ఖుర్ఆనె కరీమ్ పై చూపే గౌరవమర్యాదలు మరో ఎత్తు. అసలు ఖుర్ఆన్ కరీమ్ ఎలా చూసుకోవాలో అలా చూసుకోపోగా, ఏ రకంగా ప్రవర్తిస్తున్నామో చూద్దాం.....

ఈ రోజుల్లో మన ఇళ్ళలో మరియు మస్జిద్లలో ఖుర్ఆన్ సంబంధించి సుచీ, శుభ్రం మరియు పవితతలు ఎలా ఉనాయంటే – అలాహ్ మనందరినీ కమించుగాక – మనము మన

కాళ్ళకు వేసుకునే జోళ్ళను ఉంచే రీతిలో కూడా ఉంచలేకపోతున్నాము. రెండు మూడు రోజులకు ఒకసారైనా మన కాళ్ళజోళ్ళను పాలిష్ చేసుకుంటాము. రోజూ మన ఇంటిని మరియు మసీదుని ఊడుస్తాము. అలాగే నీళ్ళతో కూడా కడుక్కుంటాము. అలాగే ఇంట్లో ఉన్న పూల కుండీలను కూడా శుభ్రం చేస్తూ ఉంటాము. అలాగే ఇంట్లో ఉన్న సోఫాలకు, దిండ్లు మరియు మంచానికి కవర్లు కూడా మారుస్తాము. వారిని ఒక సారి షోకేసుల్లో ఉన్న వస్తువులను శుభ్రం చేయడం జరుగుతుంది. మీరే చెప్పండి, ఇంట్లోని ఏ వస్తువును కొని రోజులకు ఒకసారెనా శుభం చేయకుండా ఉంటామా? ఒక్క ఖుర్ఆన్ షరీఫ్ తప్ప.

ఒక సారి ఖుర్ఆన్‌ను ఇంటికి తీసుకు వచ్చామంటే అలాగే అటక పై ఉంచివేయబడుతుంది. కొన్ని చోట్ల నెలల తరబడి మరికొన్ని చోట్ల సంవత్సారాల తరబడి. ఖుర్ఆన్ పై దుమ్ము ధూళి వచ్చి చేరిపోతుంది. ఖుర్ఆన్‌కు ఉన్న అట్ట, వాడక, బిగుసుకుపోయి చిరిగిపోతూ ఉంటుంది. ఇంత జరుగుతున్నా మనము ఆ ఖుర్ఆన్‌ను పట్టించుకోను కూడా పట్టించుకోము. చాలా వరకు మసీదులలో కూడా ఇదే జరుగుతూ ఉంటుంది. అదే మసీదులలో నమాజు చదవడానికి వచ్చే వారి కోసం అన్ని వసతులు కల్పించడం జరుగుతోంది. వజూ చేసుకునే ప్రదేశం నుండి చెప్పులు పెట్టుకునే అరల వరకు, మరియు వాటిని శుభ్ర పరచడానికి ఒకరిని నియమించడం కూడా జరుగుతోంది. కానీ, ఖుర్ఆన్ యొక్క బాగోగులు చూసుకోవడానికి ఎవరినీ నియమించడం జరగడం లేదు. అలాగే కరెంటు బిల్లు, నీళ్ళ బిల్లు, ఫినాయిలని, యాసిడ్ అని, అగరబత్తులకని డబ్బులు మంజూరు అవుతూ ఉంటాయి. మసీదులలో మఖ్‌మల్ కాలీన్‌లు పరచడం జరుగుతోంది. నుంచుని చిదివే వారి కోసం కుర్చీలను ఏర్పాటు చేయడం జరుగుతోంది. ఇవనీ కూడా దాసులమైన మన కోసం చేయబడుతున్నాయి.

కానీ, అదే అల్లాహ్ యొక్క వాక్కు మరియు వారి పవిత్ర గ్రంధమైన ఖుర్ఆన్ కోసం ఎటువంటి చెప్పుకోదగ్గ వసతులు కల్పించడం లేదు. ఖుర్ఆన్‌ను ఉంచే షెల్ఫులలో దుమ్ము ధూళి పేర్కొని ఉంటుంది. ఖుర్ఆన్ పారె సెట్లు అలాగే పెట్టి ఉంచడంతో పాడైపోతూ ఉంటాయి. పాతబడిన ఖుర్ఆన్‌లు తెరిచి పెట్టి ఉంటాయి. వాటి పేజీలు చరిగిపోయి వాటి ముక్కలు ఇటూ అటూ పడిపోతూ ఉంటాయి. కొత్తగా కొని తెచ్చి పెట్టిన ఖుర్ఆన్‌లకు కనీసం జుజ్‌దాన్ (అంటే బట్టతో చేసిన ఒక కవరు) కూడా ఉండదు. ఖుర్ఆన్‌లను ఉంచి చదువుకోడానికి తగినన్ని రిహాల్‌లు కూడా ఉండవు. వీటిని శుభ్రంగా ఉంచేందుకు ఎవరూ నియమించరు. పట్టణాలలోనే పరిస్థితి ఈ విధంగా ఉంటే మరి పల్లెటూళ్ళలో ఇంక ఎంత దుస్థితో. ఆలోచించండి. అలాహ్ యొక్క పవిత్ర గ్రంధమైన ఖుర్ఆన్‌తో మనము ఎలా ప్రవర్తిస్తున్నామో.

ఇంకా దురదృష్టకరమైన విషయం ఏమిటంటే, ఈ రోజుల్లో పవిత్ర ఖుర్ఆన్‌లోని ఆయత్‌లు పెళ్ళి కార్డుల అంటే శుభలేకలపై, మరియు నామ్‌కరణాయీ అంటే పేరు పెట్టే ఫంక్షనుల కారులుపే (అంటే బారసాల కారులపె) కూడా ఎటువంటి సంకోచం లేకుండా అచువేయిసున్నారు.

ఇదంతా ఒక ఎత్తయితే మనము ఎంతవరకు దిగజారిపోయామో మనమే ఆలోచించుకుందాం. చివరకు గోడలపై అంటించే పోస్టర్లపై కూడా ఖుర్ఆన్‌లోని వాక్యాలను అచ్చువేస్తున్నాము. ఈ పోస్టర్లను ఎలా ఉంటాయో, మరియు ఎక్కడెక్కడ అంటింస్తారో, ఆ పోస్టర్ల పై ఎవరు ఏమి చేస్తారో అన్నీ మనకందరికీ తెలుసు. అవి గోడకే అంటి ఉన్నా పాతబడి ఊడిపోయిన తరువాత ఎక్కెడెక్కడ పడతాయో?... అలోచిస్తేనే వళ్ళు జలదరించిపోతుంది. ఇలా చేయడం వల్ల మనము మాములు తప్పు చేస్తున్నవారమా? లేక పెద్ద పాపం చేస్తునవారమా? మహోనత దెవ ।గందమెన ఖుర్ఆన్ పైన మనము చూపిస్తున్న క్రూరత్వం కాదా?

ఇప్పటికైనా కళ్ళు తెరవండి! ఇవాళ మనమందరం ప్రమాణం చేద్దాం. 'ఖుర్ఆన్ పై మనము చూపవలసిన హక్కులను తెలుసుకుని వాటిని తూ.చా తప్పకుండా పాటిస్తామని మరియు ఇళ్ళలో మరియు మసీదులలో మన వల్ల జరుగుతున్న పొరపాట్లను సరిదిద్దుకుందామని. అలాగే ఈ విషయాలను అందరికీ తెలియచేద్దామని. కనీసం వారంలో ఒక రోజు మన పనులను ప్రక్కన పెట్టి ఏదో ఒక మసీదుకు అది పట్టణమైనా లేక పల్లెటూరు అయినా వెళ్ళి ఖుర్ఆన్‌ను శుభ పరచి ఉంచవలసిన రీతిలో అమర్చివద్దామని అల్లాహ్ ముందు వాగ్దానం చేద్దాం.

అలాహ్ తఆలా మనందరికి ఖుర్ఆన్‌ను గౌరవించవలసిన రీతిలో గౌరవించేలా చేయుగాక. (ఆమీన్)

Contd. from Pg.No: 35 **కాబె కీ తామీర్**

ఇసీ దౌరాన్ ఎహెలె మక్కా నె కాబతుల్లాహ్ కొ నయె సిరెసె తామీర్ కర్నె కా ఇరాదా కియా. కాబతుల్లాహ్ కొ సబ్ సె పెహెలె హజ్రతె ఆదమ్ వ హవ్వా అలైహిముస్సలామ్ నె, ఫిర్ హజ్రత్ ఇబ్రాహీమ్ వ ఇస్మాయీల్ అలైహిముస్సలామ్ నె తామీర్ కియా థా. ఔర్ భీ కయీ తామీరాత్ కా జికర్ మిలా హె. తఫీల్ కేలియె (సాకీయె కౌసర్) 1/34 ములాహిజా ఫర్మాయె.

క్యా.కె కాబా ఎ ముకర్రమా కీ తామీర్ ముఖ్తలిఫ్ ఉజూహాత్ సె నిహాయత్ జరూరీ హొ గయీ థీ. మౌజూదా ఇమారత్ తామీరీ ఏతెబార్ సె న ముకమ్మల్ హువీ భీ థీ. ఉన్హీ. దినో. మె. కాబతుల్లాహ్ మె. చోరీ కా ఏక్ వాకియా భీ పేష్ ఆగయా థా. ఉన్హీ. దినో. కిసీ ఖాతూన్ కీ గఫ్లత్ సె గిలాపె కాబా మె. దూనీ దేనే కె దౌరాన్ ఆగ్ లగ్ గయీ థీ.

ఇధర్ మిన్ జానిబిల్లాహ్ లకడియో. సె లదీ హువీ ఏక్ కపీ ఆందీ కె అసర్ సె జిదాహ్ కె సాయిల్ సె టకా గయీ థీ. Contd. on Pg.No: 13

యాచించడం

(అడుక్కోవడం)

మౌలానా ముహమ్మద్ అబ్దుల్ ఖవీ

ప్రవక్త సాలల్లాహు అలైహి వసల్లమ్ గారు ఈ విధంగా ఉపదేశించారు: " ఒక వ్యక్తి దూర ప్రయాణం చేస్తున్నాడు, చెదిరిన జుట్టు, మురికి బట్టలతో (చాలా దయనీమైన స్థితిలో) చేతులు ఆకాశం వైపు ఎత్తి "యా రబ్ ! యా రబ్ !" అని ప్రార్థిస్తున్నాడు. కాని అతడు ధరించిన వస్త్రాలు, తినే తిండి, త్రాగే నీరు అదర సంపాదన తో సాధించినవి. మరి అతని ప్రార్థన ఎలా ఆలకించబడుతుంది.....?"

అధర్మ సంపాదన మనిషిని అలాహ్ నుండి దూరం చేస్తుంది. చివరికి అతడి పారనలు సైతం అంగీకరించబడవు. (కితాబుల్ కబాయిర్)

కాల రసూలుల్లాహి సల్లల్లాహు అలైహి వసల్లమ్: ఒక హదీసు లో వుంది: నిశ్చయంగా ఈ లోకం చాలా తియ్యనైనది, పచ్చనిది. కాని ఎవరైతే ఇందులో హలాల్ సంపాదించి దాన్ని హద్దు మీరకుండా ఖర్చుపెడతాడో అల్లాహ్ తఆలా అతనికి దాని ప్రతిఫలాన్ని ఇస్తారు. అతడిని స్వర్గానికి వారసుడిగా చేస్తారు. ఎవరైతే అధర్మ రీతిలో సంపాదిస్తాడో మరియు దాన్ని హద్దులు మీరి ఖర్చుపెడతాడో అలాహ్ తఆలా అతడిని అపకీరికరమెన ఇలు (అనగా నరకంలో) పవేశపెడతారు.

బిస్మిల్లా హిర్రహ్మా నిర్రహీమ్. నహ్మదుహూ వనుసొల్లి అలా రసూలిహిల్ కరీమ్

ప్రత్యేకించి ఎటువంటి అవసరం లేకుండా ఇతరుల ముందు యాచించడం, సహాయం అర్థించడం, తన బీదత్వాన్ని ఇతరుల ముందు వ్యక్తపరచడం చాలా పెద్ద పాపం మరియు ఎంతో నీచమైన లక్షణం. అల్లాహ్ తఆలా దివ్య ఖురాన్‌లో తమ అవసరాలను ఇతరులకు తెలియకుండా గుప్తంగా వుంచే వారిని ప్రశంసిస్తూ, ధనవంతులను తమ దానధర్మాలలో అటువంటి వారివైపు ప్రత్యేకంగా శ్రద్ధవహించండి అని సిఫారసు మరియు తాకీదు చేశారు.

కష్టాలు ఎదురైనా అల్లాహ్ పైనున్న విశ్వాసంతో, ఎవరినైతే తమ అవసరాలు ఇతరులకు తెలియజేయాలంటే బిడియపడేలా చేసాయో. అటువంటివారికి ఎంతటి గొప్ప శుభవారో ఆలోచించండి.

ఇదే విధంగా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారు ఒక హదీసులో ఇలా తెలిపారు: ఎవరైతే తన అవసరాలను ఇతరులకు తెలియపర్చడో అటువంటి వ్యక్తి 'కమాపణ' అల్లాహ్ యొక్క హక్కు(అంటే అల్లాహ్ వానిని తప్పకుండా క్షమిస్తాడు).

ఇంకా. ప్రవక్త సల్లాహు అలైహి వసల్మ్ గారు యాచించడం అపకీరి అని బోదించారు.

వాస్తవం కూడా అదే. ఇతరులను అర్థించడమనేది ఎంతో అపకీర్తికరమైన విషయం. అందుకే సహాబా రజియల్లాహు అన్‌హుమ్ అంటే ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారి అనుచరులు దీనికి ఎంతో దూరంగా వుండేవారు. వారు ఈ విషయంలో ఎంత జాగ్రత్త వహించే వారంటే స్వారీ చేసేటప్పుడు చేతిలోని కళ్ళెము జారి పడిపోతే తీసివ్వమని కూడా ఎవరిని అడిగేవారు కాదు. తాము స్వారీ చేసే జంతువును కూర్చోపెట్టి స్వయంగా దిగి తీసుకునేవారు. ఇదంతా ఇతరులను అర్థించే అపకీరి మరియు ।పవక సలలాహు అలెహి వసలమ్ గారికి ఇచి।న మాట తప।కూడదని చేసేవారు.

కాని ఎంతటి బాధాకర విషయము, ఇవాళ ఇతర చెడ్డ విషయాల లాగే 'యాచనం' కూడా మన సమాజంలో వ్యాపించిపోయింది. మంచి మంచి మర్యాదస్తులు కూడా ఈ రోజు రంగులు మార్చి ఇటువంటి అపకీర్తికరమైన కార్యంలో సంతోషంగా భాగం పంచుకుంటున్నారు.

ఇకపై వ్రాయబడే హదీసుల ద్వారా ఇది ఎంతటి నీచ కారమో మనము తెలుసుకోవచు।. ఆ తరువాత మన సమాజంలో జరుగుతున్నది చూడండి.

అడుక్కుతినేవాడి ముఖం ప్రళయదినం నాడు మార్చివేయబడుతంది.

ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారు ఇలా ఉపదేశించారు: " (మనిషికి అడుక్కుతినే అలావాటైపోతుంది) అతడు జీవితాంతం అడుక్కుతింటుంటాడు. చివరికి, అల్లాహ్ తఆలా ముందు హాజరైనప్పుడు అతడి ముఖం పై మాంసపు ముద్ద (అసహ్యకరంగా) వేలాడుతుంటుంది.[1]

(కఠినమైన అవసరం లేకుండా) ఇతరుల ముందు అర్థించే చెయ్యి, పనికిమాలినది.

ప్రవక్త (స) ఈ విధంగా సెలవిచ్చారు: పై చేయి క్రిందటి చేయి కంటే శ్రేష్ఠమైంది (దానం చేసే చేయి ఎప్పుడూ పైనే ఉంటుంది మరియు అడుక్కునే వాడి చేయి లేక యాచించే వాని చేయి ఎప్పుడూ క్రింది వైపే ఉంటుంది. ఇక్కడ చెప।దలచింది ఏమిటంటే. దానం చేసే వాడు యాచించేవాని కంటే ।శేషమెనవాడు అని).

యాచనం ముఖాన్ని తురిమే పరికరం

ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారు ఇలా అన్నారు: (అవసరం లేనిదే) యాచించడం తమ ముఖాన్ని (అంటే దాని కున్న విలువను) తురమడం లాంటిది. ఒక వేళ రాజు వద్దకెళి। తన హకును కోరితే లేదా తప్పనిసరి పరిస్థితుల్లో ఇతరులను అర్థిస్తే అది వేరే విషయం.

ఇతరులను అర్థించడం జీవరికాన్ని పెంచుకోవడమే

ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారు ఇలా ఉపదేశించారు: " ఎవరికైనా పస్తులుండాల్సి వస్తే, అతడు జనం ముందు (తన అవసరాలను తెలిపి) అర్థిస్తే అతడికి పసుల నుంచి విముకి కలి।ంచబడదు. (అతడి పస్తులు ఇంకా పెరుగుతూనే వుంటాయి).

అడుక్కుతినడం లోని అవమానం కన్నా కూలిపని లో పడే ఇబ్బందులే మిన్న

।పవక సలలాహు అలెహి వసలమ్ గారు ఈ విదంగా ఉపదేశించారు. " తలపె కటెలు

మోసుకొని రావడం ఇతరుల ముందు అడుక్కోవటం కంటే మంచిది. (వారు అడిగిన వెంటనే బిచ్చం ఇచ్చినా, ఇవ్వకపోయినా)

(అవసరం లేకుండా) ఇతరులను యాచించడం నిప్పురవ్వలు ప్రోగుచేయడం

ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారు ఇలా అన్నారు: తన దెగ్గిర సొమ్మును పెంచుకునేందుకు ఎవరైనా ఇతరులను యాచిస్తే, వాస్తవానికి అతడు (నరకంలో కాలడానికి) నిపురవ్వలను అడుక్కుంటున్నాడు. ఇక అతడి ఇష్టం ఎక్కువైనా అడుక్కోవచ్చు. తక్కువెనా అడుక్కోవచ్చు. (ఎందు కంటే అది చివరికి నరకాగ్నిగానే మారుతుంది.)

దివ్య ఖురాన్‌లో అనాధల సొమ్ము తినే వారికి కూడా అల్లాహ్ ఇలానే అన్నారు, "ఇన్నమా యత్‌కులూన ఫీ బుతూనిహిమ్ నారా" అంటే "వారు తమ కడుపులో నిప్పునే నింపుకుంటున్నారు."

ఇతరుల ముందు యాచించే వాడి పేదరికాన్ని అల్లాహ్ తఆలా పెంచేస్తారు

ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారు ఇలా సెలవిచ్చారు: ఎవరైతే ఇతరులను యాచించే ద్వారాన్ని తెరుస్తాడో (అంటే యాచించడం ఆరంబిసాడో) అలాహ్ తఆలా పసులు. పేదరికపు ద్వారాలు అతడికై తెరిచేస్తారు.

"యాచనం" వల్ల ముఖానిపై పడే అసహ్యమైన మరకను ఒక్కనరకాగ్ని మాత్రమే తొలగించగలదు

ఒకతను ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారి వద్దకు వచ్చి ఏమైనా ఇవ్వమని కోరాడు. దానికి ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారు "మీ ఇంట్లో ఏమైనా వస్తువులు వున్నాయా" అని ప్రశ్నించారు? అతడు రెండు వస్తువులు ఉన్నాయని అన్నాడు. అప్పుడు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారు వాటిని తెప్పించి రెండు దిర్హములకు అమ్మి ఒక దిర్హంతో ఇంట్లో రొట్టెల పిండి ఇచ్చి మరో దిర్హంతో గొడ్డలి కొనుక్కురమ్మని అన్నారు. అతడు అలానే చేశారు. ఆ తరువాత ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారు స్వయంగా తమ చేతులతో ఆ గొడ్డలికి పిడి తగిలించి, "అడవి నుంచి కట్టెలు కొట్టుకొచ్చి ఊరిలో అమ్ము, 15 రోజుల వరకు నా వద్దకు రావద్దు" అని అన్నారు. అతడు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారి ఆదేశానుసారంగానే చేసి లాభాన్ని సంపాదించి ఎంతో సంతోషంగా ప్రవక సలలాహు అలైహి వసలమ్ గారి యొక్క సేవలో హాజరయ్యాడు.

అతడితో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారు ఇలా అన్నారు: "ఇతరుల ముందు అడుక్కొని రేపు ప్రళయదినాన ముఖం మీద నరకపు అగ్ని తప్ప మరేమీ దూరము చేయలేని ఓ వికారమైన నల్లటి మచ్చతో నువ్వు (సమాధి నుండి) లేపబడే కన్నా గౌరవమర్యాదలు మరియు హుందాతనముతో కూడిన ఈ జీవితం ఎంత బాగుందో చూడు" అని అన్నారు.

పై హదీసులలో ప్రత్యేకించి ఎటువంటి అవసరం లేకుండా ఇతరులను యాచించడంలోని నీచత్వాన్ని మరియు ఇతరులకు తమ అవసరాలను చెప్పి వారి నుండి సహాయం అర్థించడం

ఎంత పెద నేరమో. ఎంతటి నీచ లక్షణమో కూడా స్పష్టంగా తెలియపరచడం జరిగింది.

అవసరానికి యాచించడం ఇస్లాంలో నిషేధం కాదు

ఇక పై ఇక్కడ పొందు పరచిన హదీసుల ద్వారా ఇతరును అర్థించేందుకు అనుమతించబడిన కొన్ని ప్రత్యేక సందర్భాలు, అవసరాలు ఏమిటో మనము తెలుకుందాము. ఈ విషయం తెలుసుకోవడం కూడా ఎంతో అవసరం. ఎందుకంటే, మనం మన నిజ జీవితంలో లావాదేవీలు చేసేటప్పుడు నిజాయితీని మర్చిపోయి, ఇటువంటి విషయాలపై నిరయించే సమయంలో మన మనస్సులోని కపట ఉపాయాలను అనుసరిస్తాము.

హజ్రత్ కుబైసా రజియల్లాహు అన్హు గారు ఇలా ఉల్లేఖిస్తున్నారు, 'నాతో ప్రవక్త (స) ఇలా అన్నారు: ఓ కుబైసా! విను. ఇతరులను యాచించడం ముగురికి తప్ప ఇంకెవరికీ హలాల్ (అంటే ఇస్లామీ శాస్త్ర సమ్మతము) కాదు.

(1) ఎవరికైతే జరిమానా విధించబడిందో (అతడు ఇతరుల సహాయము లేనిదే దాన్ని చెల్లించే స్థితిలో లేనట్లైతే) తన అవసరం తీరేంతవరకు (ఇతరులను సాయం కోసం అర్థించవచ్చు).

(2) ప్రకృతి వైఫల్యాల వల్ల లేదా మరేదైనా విపత్తు కారణంగా తన సంపదంతా కోల్పోతే తన అవసరానికి సరిపడినంత (ఇతరుల సహాయం అర్థించగలడు).

(3) పస్తులతో అలమటిస్తున్నవాడు --- కానీ కనీసం ముగురు స్థానికులు అతడు పస్తులునటు సాక్షమిస్తే --- అతడు తన పస్తులు తీరేంత సహాయం యాచించేందుకు యోగ్యుడు.

(ఈ మూడు సందర్భాలను తెలిపిన తరువాత ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారు ఇలా అన్నారు," ఓ కుబైసా! వీరు కాకుండా ఇంక ఎంత మందెతే అడుకుతింటునారో వారంతా హరామ్ మరియు మురికి తింటున్నారు.

చూశారా? ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారు ఎటువంటి సందర్భాల్లో ఇతరుల సహాయం అర్థించేందుకు అనుమతినిచ్చారో. అంటే, ఇతర సందర్భాల్లో మనిషి తన సొంత సంపాదనతో తినే శక్తి కలగివున్నాడు అని అర్థం. కాబట్టి ఒక వేళ అల్లాహ్ అతడికి ధనసంపదలు ప్రసాదించినట్లైతే వ్యాపారం లేదావ్యవసాయం చేసుకొవాలి, ధనసంపదలు లేని పక్షంలో తన కండ బలంతో శ్రమించాలి. ఇస్లాంలో ఏ పనీ, ఏ వృత్తీ హీనమైంది కాదు. ఇతరుల ముందు చేయ్యి చాపే కన్నా కష్టపడి పనిచేయడం మేలు కాదా? చెప్పులు కుటడం. వడంగి అవడం లేదా ఇంకేమైనా చేయడం తప్పు కాదు.

మనందరి ప్రభువైన అల్లాహ్ కోసం మేలుకోండి. (ఇతరుల ముందు యాచించడం మానండి). యాచనానికి వ్యతిరేకంగా ధర్మసమ్మతమైన రీతిలో సంపాదించడం గురించి ఎన్నో సుగుణాలు (virtues) దివ్య ఖురాన్ మరియు హదీసులలో వనాయి. (వాటనిటిని ఇనాలహ్ పతేక పుస్తకంలో జమచేస్తాము).

కాబటి (దనవంతులు/పేదవారు అనే తేడా లేకుండా) ముసింలందరు వివిద లేబుల్ తో

ఇతరుల ముందు అర్థించే పరంపరను ఆపేయాలి. ఎందుకంటే పై హదీసులో సంపాదించగల శక్తి ఉన్నప్పటికీ యాచించే వారి కోసం ఇచ్చిన జడిపింపులు ఏ విధంగానైతే పేదవారెన అడుకుతినే వారికి వర్తిస్తాయో అదే విధంగా ధనికులకీ, చదువుకున్నవారికీ వర్తిస్తాయి.

(నేరం ఎవరు చేసినా ఒక్కటే. ఇక ధనికులు కూడా అడుక్కుతింటారా? అని ఆశ్చర్యపోతున్నారా) వీరు చిన్న చిన్న మొత్తాలను అడుక్కోరు. పెద్ద పెద్ద మొత్తాలను మాత్రం అడుక్కుంటారు. పెళ్ళిల్ల సందర్భాల్లో, ఈ రోజుల్లో, ఎంతో మంది మర్యాదస్తులు తమ గౌరవ మర్యాదల కిరీటాన్ని తలక్రిందులు చేసి ఆడపిల్లవారి ముందు భిక్షం అడుక్కుంటుంటారు. ఇటువంటి వారు ఓ సారి ఆలోచించాలి (ఇంట్లో రెండు దిర్హములు ఖరీదు చేసే ఓ చెంబు, ఓ జంతువు చర్మం తప్ప ఇంకేమీ లేని) ఓ బీదవాడిని కూడా ఇతరుల ముందు చేయి చాపేందుకు అనుమతించకుండా తమ కష్టార్జితంతో బ్రతకమని ఆదేశించిన దైవ ప్రవక్త (స) నేటి ధనికులకు, మంచి జీవనోపాధి కలిగివున్న వారికి ఆడపెళ్ళి వారి ముందు అడుక్కునేందుకు అనుమతిస్తారా?

కాని ఏంచేస్తాం? ధనం పిచ్చి మనల్ని సిగ్గులేని వారిగా మార్చేసింది. నేడు కొత్త కొత్త పేర్లతో అడుక్కుంటున్నారు. ఇచ్చేవారు–పుచ్చుకునేవారు ఎవ్వరూ పై హదీసులలోని బెదిరింపులకు భయపడట్లే లేదు. కనీసం తాము పాపాత్ములం అని, హదీసుల్లో పేర్కొనబడిన జడిపింపులకు పాత్రులమని కూడా భావించడం లేదు. ఇంకా విచారకరమైన విషయం ఏమిటంటే ధర్మపరులు, ధర్మం తెలిసినవారు అని అనబడేవారు కూడా నేడు ఈ నీచ కారంలో బాగం పంచుకుంటున్నారు. ఇక అల్లాహ్‌నె మనందరిపై దయచూపాలి.

ఇక ముగించే ముందు దైవ నిర్ణయాలకు కట్టుబడి వుండి, దైవానుగ్రహాలపై సంతృప్తి పడేవారి కోసం గొప్ప సువార్తను అందించే ఒక హదీసును ఇక్కడ పొందుపరుస్తాను. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారు ఇలా అన్నారు: "సృష్టిలో ఇక ఎవరితోను అర్థించను అని మీలో ఎవరు నాకు ప్రమాణం చేస్తారు? నేను, అతడికి తపకుండా సర ।పవేశం కలించే బాదత తీసుకుంటాను." (ముస్లిం)

ఈ సుభ వార్త విన్న తరువాత అందరూ ఇతరుల ముందు యాచించే అపకీర్తి నుంచి తమని తాము కాపాడుకుంటామని, జీవితాంతం తమ అవసరాలన్నిటినీ రహ్మాన్–ఒ–రహీమ్ (అనంత కరుణామయుడు మరియు అపార కృపాశీలుడైన) అల్లాహ్‌కు మాత్రమే తెలుపుకుంటామని దృడసంకలం చేసుకుంటారని ఆశిసునాము. అలాహ్ మనందరికీ ఈ సౌబాగాని కలిపించుగాక. ఆమీన్...

నోట్:– హదీసు లో పేర్కొనబడ్డ జడిపింపులన్నీ తమ సొంత అవసరాల కోసం ఇతరుల ముందు యాచించే వారికి సంబంధించినవి. ప్రజా శ్రేయస్సు కోసం లేదా ధార్మిక అవసరాల కోసం ప్రజల్లో చందాలు వసూలు చేయడం ధర్సమతమెందే కాక ।పవక సలలాహు అలెహి వసలమ్ గారి యొక పవిత సునతు కూడాను.

ఇస్లామీ చరిత్ర–7

హజ్రత్ నూహ్ అలైహిస్సలామ్ గారి ఆహ్వానం

క్రిందటి నెలలో మనము హజ్రత్ నూహ్ అలైహిస్సలామ్ గారి పుటుక గురించి మరియు ఆనాటి పరిస్థుతుల గురించి కొంత తెలుసుకున్నాము. ఈ నెల.....

ఎప్పుడైతే సంఘంలో చెడు మరియు సృష్టి కర్తను విడిచి సృష్టిని పూజించడం సర్వసాధారణం అయిపోయిందో, అప్పుడు అల్లాహ్ ఈ సంఘంలోని వారి వద్దకు హజ్రత్ నూహ్ అలైహిస్సలామ్ గారికి ప్రవక్తతత్వం ప్రసాదించి వారి వైపునకు పంపించారు. హజ్రత్ నూహ్ అలైహిస్సలామ్ గారు ఆ ప్రజలకు బోధించుతూ మరియు ధర్మబోధ చేస్తూ ఇలా అన్నారు, 'మీరు సర్వశ్రేష్టుడు మరియు సర్వలోకాలకు అధిపతి అయిన అలాహ్‌ను మాత్రమే పూజించండి. ఆయన మీరు చేసిన పాపాలను క్షమిస్తారు'.

ఇది విన్న నాయకులు, 'మేము నీ మాటలను నమ్మము, నిన్ను ప్రవక్తగా కూడా నమ్మము. ఎందుకంటే నీవు కూడా మాలోని ఒక్కడివే. అంతేకాక నిను తకువ కులాలకు చెందినవారు ఆచరిస్తున్నారు' అని సమాధానమిచ్చారు.

దానికి హజ్రత్ నూహ్ అలైహిస్సలామ్ గారు, 'అల్లాహ్ యొక్క సాన్నిహిత్యం పొందడానికి డబ్బు, సంపాదన ముఖ్యం కాదు. అల్లాహ్ యొక్క అనుగ్రహం సంపాదించాలంటే మనఃసాక్షితో కూడిన విశ్వాసం ఉండాలి. మీకు సంపద ఎక్కువగా ఉందనో లేక నాకు అందులో నుండి కొంత ఇస్తారనో, నేను, మీకు అల్లాహ్‌కు సమ్మతమైన ఇస్లాం వైపునకు ఆహ్వానం ఇవ్వడం లేదు. అల్లాహ్, మీ అందరివరకు ఇస్లాం యొక్క ఆహ్వానాన్ని చేరవేయమంటేనే, ఇస్లాం యొక్క విశ్వాసాలను మీ ముందు ఉంచుతున్నాను. అంతే కాక నేను మీ వరకు ఇస్లాం యొక్క బోధనలు చేర్చడం వల్ల , అల్లాహ్, నా పై కరుణాకటాక్షాలు కురిపిసారన ఆశతో ఇలా చేసునాను. నేను పడుతున ఈ కషానికి అల్లాహ్‌యే ప్రతిఫలం ఇస్తారు.

ఇలా, హజ్రత్ నూహ్ అలైహిస్సలామ్ గారు రాత్రనక పగలనక, ఏకంతంగా కలిసి, అందరినీ ఒక చోట చేర్చి, ప్రత్యేకంగా, పేరు పేరున కలిసి చాలా కాలం వరకు తాను ఉన్న సంఘానికి ఏకత్వాన్ని, బహు దైవారాధన చేయరాదు అని, ఇంకా అల్లాహ్‌తో అవిధేయత ప్రదర్శించవద్దని ఇలా పలు రకాలుగా భోదిస్తూనే గడిపారు. ఇంత చేసినా. వారు అలాహ్ అంటే భయపడకపోగే, ఇహలోకంలోనే అజాబ్ (శిక్షను) కోరసాగారు.

హజ్రత్ నూహ్ అలైహిస్సలామ్ గారి ప్రజలపై అల్లాహ్ యొక్క శిక్ష

హజ్రత్ నూహ్ అలైహిస్సలామ్ గారు 950 సంవత్సరాల వరకు తన వారికి బహు దైవారాధనను విడిచి ఏకేశ్వరుడైన అల్లాహ్‌ను పూజించమని భోదిస్తూనే ఉన్నారు. కానీ ప్రజలు ఈ బోధనలను నమక, అలాహ్ యొక్క శికను కాంకించసాగారు. వారి ఆగడాలు ఎకువ

అవగా, అల్లాహ్ తఆలా తన ప్రవక్త హజ్రత్ నూహ్ అలైహిస్సలామ్ గారి దగ్గరకు, 'ఇపుడు ఉన్న విశ్వాసుల తప్ప మరెవరూ విశ్వాసం తీసుకురారు' అని సందేశం పంపించారు.

అప్పుడు హజ్రత్ నూహ్ అలైహిస్సలామ్ గారు, 'ఓ అల్లాహ్! ఈ దురదృష్టవంతుల పై అలాంటి ఇలాంటి శిక్ష కాదు, ఆ శిక్ష తాకిడికి ఈ ప్రపంచంలోనే ఒక్క అవిశ్వాసి కూడా బ్రతికి బయట పడ కూడదు' అని ప్రార్థించాడు. అల్లాహ్ తఆలా వారి ప్రార్థనను ఆలకించారు మరియు ఇలా ఆదేశించారు. 'నా పరవేక్షణలో మరియు నా ఆదేశం ప్రకారం ఒక పెద ఓడను తయారు చేయండి'.

ఆ ఆదేశానికి అణుగుణంగానే ఒక పెద్ద ఓడ తయారు చేయబడినది. మరియు అల్లాహ్ యొక్క ఆజ్ఞానుసారం భూమి నీరు బయటకు వచ్చింది మరియు ఆకాశం నుండి కురవసాగింది. చూస్తుండగానే భూమి అంతా నీటి మయమైపోయింది. అప్పటికే అల్లాహ్ యొక్క ఆదేశానుసారం హజ్రత్ నూహ్ అలైహిస్సలామ్ గారు విశ్వాసులందిరిని మరియు ఈ లోకంలోని ప్రతీ జీవరాశి నుండి ఒకొక్క జోడిని ఓడ మీదకు ఎక్కించుకుని నీటిలో ప్రయాణించసాగారు.

మిగిలిన వారందరూ అంటే అవిశ్వాసులు మరియు బహుదైవారాధకులు అంటే సృష్టిని పూజించేవారందరూ ఆ నీటి తూఫానులో మునిగిపోయారు మరియు నాశనం అయిపోయారు. 6 నెలల తరువాత ఆ ఓడ జోది పర్వతం పై, 10 ముహర్రముల్ హరామ్ తేదీన, ఆగింది. హజ్రత్ నూహ్ అలైహిస్సలామ్ గారు ఓడలో ఉన్న విశ్వాసులు మరియు జీవరాశులతో క్షేమంగా నేల పై దిగారు. వీరితోనే అల్లాహ్ తఆలా తిరిగి మరొకసారి మానవజాతిని స్థిరపరిచారు. ఇందువల్లనే హజ్రత్ నూహ్ అలైహిస్సలామ్ గారిని 'ఆదమ్ ఎ సానీ' అంటే 'రెండవ ఆదమ్' అని పిలుస్తారు.

Contd. from Pg.No: 9

ప్రస్తావించదలచినప్పుడు, వారిని 'అబ్ద్' అంటే దాసుడు అనే సంభోదించారు. ఉదాహరణకు, సూరహ్ ఇస్రాలో మేరాజ్ ప్రస్తావన వచ్చినప్పుడు 'సుబ్హానల్లజీ అస్రా బి **అబ్దిహీ**...' అని మరియు ఈ యాత్రలోని చివరి మజిలీల గురించి వివరించేటప్పుడు కూడా 'ఫ అవ్హా ఇలా **అబ్దిహీ** మా అవ్హా' అని సూరహ్ నజ్మ్‌లో చెప్పబడి ఉంది. అలాగే సంఘటనలలోనే అతి గొప్ప సంఘటన అయిన ఖుర్ఆన్ అవతరణ గురించి వివరించేటప్పుడు 'తబారకల్లజీ నజ్జలల్ ఫుర్ఖాన అలా **అబ్దిహీ**...' అని సూరతుల్ ఫుర్ఖాన్ లో మరియు 'అల్హమ్దు లిలాహిలజీ అనల అలా **అబ్దిహిల్** కితాబ...' అని సెలవివ్వడం జరిగింది.

చివరకు చెప్పదలచుకున్నది ఏమిటంటే దైవ దాసులలోని సుగుణాలన్నిటిలో కెల్లా ఉత్తమమైన గుణం దాసత్వమే. మన ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారు ఈ దాసత్వం అనే గుణానికి ఉన్న స్థానానికి నాయకులు. ఈ గుణానికి చాలా ప్రత్యేకతలు ఉన్నాయి. వాటన్నిటిలోకి ప్రత్యేకమైనది 'దుఆ'. అంటే ప్రార్థన.

పెళ్ళి

ఇస్లామీ పరిభాషలో – 2.1

మౌలానా ముహమ్మద్ అబుల్ ఖవీ

ఖుర్ఆన్‌లో నికాహ్ యొక్క ఆదేశం మరియు ప్రోత్సాహం

కానీ, అవును! ఎవరైతే తమ భార్యలతో మరియు (ఇస్లాం సమ్మతించిన) బానిసరాళ్ళతో సుఖం పొందుతారో (అనుభవిస్తారో), వారి పై ఎటువంటి చెడు లేదు (అంటే వారు ఎటువంటి తప్పు లేక నేరము చేసినవారు అవ్వరు)

(సూరతుల్ ముఅ్మినూన్: 6)

ఇంతకు ముందు అంటే నవంబరు మాస పత్రికలో మనము బిడియం(సిగ్గు) మరియు పవిత్రత యొక్క ప్రాముఖ్యత మరియు దాని వల్ల లభించే పుణ్యాలను తెలుసుకున్నాము. ఇప్పుడు బిడియం మరియు పవిత్రత లభించే ఏకైక మార్గమైన 'నికాహ్' (పెళ్ళి) యొక్క పుణ్యాలు మరియు దాని లాభాల గురించి ఖుర్ఆన్ మరియు హదీసులు ఏమని చెబుతున్నాయో తెలుసుకుందాము.

మనందరి ప్రభువైన అల్లాహ్ తఆలా ఇలా ప్రవచించారు.

وَأَنكِحُوا الْأَيَامَىٰ مِنكُمْ وَالصَّالِحِينَ مِنْ عِبَادِكُمْ
وَإِمَائِكُمْ ۚ إِن يَكُونُوا فُقَرَاءَ يُغْنِهِمُ اللَّهُ مِن فَضْلِهِ ۗ وَاللَّهُ وَاسِعٌ عَلِيمٌ ﴿٣٢﴾

వ అన్‌కిహుల్ అయామా మిన్‌కుమ్ వస్ సాలిహీన మిన్ ఇబాదికుమ్ వ ఇమాఇకుమ్ ఇన్‌యఁ యకూనూ ఫుకరాఅ యుగ్‌నిహిముల్లాహు మిన్ ఫజ్‌లిహీ వల్లాహు వాసిఉన్ అలీమ్', అంటే 'మీలో ఎవరికైతే నికాహ్ కాలేదో, వారికి నికాహ్ చేయండి. మరియు గుణవంతులైన బానిసలు మరియు బానిసరాళ్ళకు కూడా నికాహ్ చేయండి. వారు కనుక బీదవారు(కనీస అవసరాలు కూడా తీర్చుకోలేనివారు) అయితే కనుక అల్లాహ్ తన కరుణతో వారికి సరిసంపదలు ఇస్తారు. మరియు అల్లాహ్ చాలా విశాలతత్వం కలవారు మరియు అన్నీ తెలిసిన వారు.

(సూరతుల్ నూర్: 32)

గొప్ప ముహద్దిసులలో ఒకరైన ఇమామ్ ఇబ్నె కసీర్ రెహ్మతుల్లాహి అలైహి గారు ఇలా అన్నారు, 'పైన పేర్కొన్న ఆయత్‌లో నికాహ (అంటే పెళ్ళి) యొక్క ఆదేశం ఇవ్వబడినది. ఇస్లామీ పండితులలో చాలా మంది వరకు ఈ ఆయత్‌ను వివరిస్తూ. 'ఎవరైతే నికాహ్(పెళ్ళి) చేసుకోగల

అర్హత కలిగి ఉన్నాడో, అతని పై నికాహ్ చేసుకోవడం వాజిబ్ చేయబడినది అంటే తప్పని సరిగా చేసుకోవడమన్న మాట. వారు, మన ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారి ఒక ఆదేశాన్ని కూడా సాక్ష్యంగా పేర్కొనారు. వారు సాక్ష్యంగా పేర్కొన్న ఆ హదీసు సహీహైన్ (అంటే బుఖారీ మరియు ముసిమ్ హదీసు గ్రంధాలలో) ఇబె మసూద్ రజియలాహు అను గారిచే నివేదించబడినది.

పైన ఆయత్‌లో 'అయ్యామా' అని పేర్కొనబడినది. ఈ పదము 'అయ్యిమ్' అనే పదానికి బహువచనం. ఎవరికైతే భాగస్వామి లేరో – అది మగ అయినా, ఆడ అయినా సరే, ఇప్పటి వరకు అసలు నికాహ్(పెళ్ళి) అవ్వకపోయినా లేక నికాహ్(పెళ్ళి) అయ్యి ఏదేని కారణాల వల్ల విడిపోయినా సరే అటువంటి ఒంటరి మరియు భాగస్వామి లేని వారిని అయ్యిమ్ అని అంటారు.

హజ్రత్ ఇబ్నె అబ్బాస్ రజియల్లాహు అన్హు గారు ఇలా నివేదించారు, 'పైన పేర్కొన్న ఆయత్‌లో అల్లాహ్ తఆలా ఎహ్రార్ మరియు హరాయిర్ – అంటే సేతంత్రులు మరియు బానిసలు – అందరికీ నికాహ్(పెళ్ళి) చేసుకోమని ప్రోత్సహించారు.

హజ్రత్ అబూ బకర్ సిద్దీఖ్ రజియల్లాహు అన్హు గారు పై ఆయత్‌ను పేర్కొంటూ ఇలా అన్నారు, 'అల్లాహ్ తఆలా పెళ్ళి చేసుకోమని ఆదేశించారు. ఆ ఆదేశాన్ని నీవు పాటించు. అలాహ్ తఆలా 'సిరిసంపదలు ప్రసాదిస్తాను' అని చేసిన వాగ్దానాన్ని పూర్తి చేస్తారు'.

ఇలాగే హజ్రత్ ఇబ్నె మసూద్ రజియల్లాహు తఆలా అను గారు. 'నికాహ్(పెళ్ళి) దారా సిరిసంపదలను వెతకి సంపాదించుకోండి' అని సెలవిచ్చారు.

హజ్రత్ అబూ హురైరా రజియల్లాహు అన్హు గారు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారు ఇలా సెలవిచ్చారని అన్నారు, 'ముగ్గురు పై తన సహాయన్ని, అల్లాహ్ తఆలా తన ప్రాధమిక హక్కుగా నిర్ణయించుకుని ఉన్నారు. అందులో ఒకడు. తన మానాని మరియు పవిత్రతను పరిక్షించుకోవడానికి నికాహ్ చేసుకున్నవాడు'.

మన ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారు తన అనుచరుల యొక్క మానాన్ని మరియు పవిత్రతను పరిరక్షించడానికి ఈ విషయంలో ఎంతగా కృషి చేసేవారంటే తన అనుచరులలో నికాహ్ చేసుకోగలవారందిరికీ పెళ్ళి చేసేవారు. ఒకసారి ఒకతినికి నికాహ్ చేసారు. అతడి వద్ద వేసుకోవడానికి(ఒంటికి చుట్టుకోవడానికి) ఒక బట్ట మరియు ఒక లోహపు ఉంగరం మాత్రమే ఉన్నాయి. అంతకంటే మరే వస్తువులు లేవు. మెహెర్ కూడా ఇవ్వలేని పరిస్థుతులలో ఉన్నాడు. అప్పుడు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారు మెహెర్ బదులుగా తనకు కాబోయో భార్యకు ఖుర్‌ఆన్ చదవడం నేర్పించాల్సిన భాద్యతను అప్పజెప్పారు.

(మెహెర్ అంటే నికాహ్ సమయంలో వరుడు, వధువు తప్పనిసరిగా ఇవ్వవలసిన డబు. ఇది తప్ప మరే ఇతర కార్యాలను నికాహ్ కొరకు, ఇస్లాం, విధి చేయలేదు)

పెన పేర్కొన ఆయత్ ఆఖరులో 'యుగ్‌నిహుములాహు మిన్ఫ పజ్‌లిహి' దారా అలాహ్

తఆలా తన కరుణా కటాక్షాల ద్వార, 'బారఁబరల ఇరువురికి కావలసినవి సమకూర్చే భాద్యతను' తన పె హక్కుగా విధి చేసుకున్నాడు. (తఫ్సీరుల్ ఖుర్ఆనుల్ అజీమ్: 277/3)

హజ్రత్ అల్లామా ఆలూసీ రెహ్మతుల్లాహి అలైహి గారు పై ఆయత్ గురించి ప్రస్తావిస్తూ ఇలా అనారు, 'అల్లాహ్ తఆలా దీనికి ముందు ఆయత్‌లో(అంటే సూరహ్ నూర్‌లోని 31వ ఆయత్) వ్యభిచారం మరియు దానికి వైపుకు లాగే పనులు, చేష్టలను ఖండిస్తూ అలాంటి పనులను నిషేదించారు'. ఆ పనులను నిషేదిస్తూనే, పవిత్రతను కాపాడుకోవడానికి నికాహ్ చేసుకోమని ఆదేశించారు. నికాహ్, వ్యభిచారం నుండి కాపాడడమే కాకుండా ఇతరత్రా చాలా లాభాలు కలిగి ఉన్నది. ఎందుకంటే మానవాళి యొక్క కొనసాగింపుకు, దినాదినాభివృద్ధి చెందడానికి మరియు వంశాలు కలగాపులం కాకుండా ఉండేందుకు ఒకే ఒక్క దారి 'నికాహ్'.

'మంచి వారు మరియు సుగుణాలు కలిగినవారు' అంటే ఎవరంటే పెళ్ళి యొక్క హక్కులను నెరవేర్చేవారు (అంటే జీవిత భాగస్వాముల హక్కులను తీర్చేవారు) మరియు జీవించడానికి కావలసిన అవసరాలను సమకూర్చగల సామర్థ్యం ఉన్నవారు, అన్న మాట.

ఖుర్ఆన్‌లో మరొక చోట. అలాహ్. తన ।పవకలను పొగుడుతూ ఇలా అనారు.

وَلَقَدْ أَرْسَلْنَا رُسُلًا مِّن قَبْلِكَ وَجَعَلْنَا لَهُمْ
أَزْوَاجًا وَذُرِّيَّةً ۚ وَمَا كَانَ لِرَسُولٍ أَن يَأْتِيَ
بِآيَةٍ إِلَّا بِإِذْنِ اللَّهِ ۗ لِكُلِّ أَجَلٍ كِتَابٌ ﴿٣٨﴾

అంటే 'కచ్చితంగా, మేము మీ కంటే ముందు కూడా ప్రవక్తలను పంపించి ఉన్నాము మరియు వారి కొరకు బారఁలను కూడా సఁపించాము మరియు పిలలను కూడా సృష్టించాము'. (సూరతుల్ రఅద్: 38)

ఇమామ్ కుర్తుబీ రెహ్మతుల్లాహి అలైహి గారు ఒక చోట ఇలా అన్నారు, 'మదీనా నగరంలో ఉండే యహూదీ మతానికి చెందినవారు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారు నికాహ్ చేసుకోవడాన్ని తప్పుబడుతూ ఇలా అన్నారు, 'ఈయనే కనుక అల్లాహ్ యొక్క ప్రవక్త అయితే భార్యా పిల్లల మోజు కనబరిచేవారు కాదు'. ఈ యొక్క నిందకు సమాధానంగా అల్లాహ్ తఆలా పై ఆయత్‌ను అవతరింపజేసారు. అంతేకాక అదే యహూదీ మతానికి చెందిన వారు గౌరవించే ప్రవక్తలైన హజ్రత్ దావూద్ అలైహిస్సలామ్ మరియు హజ్రత్ సులైమాన్ అలైహిస్సలామ్ గారి వైపు సూచిస్తూ ఇలా సెలవిచ్చారు, 'ఆ ప్రవక్తలు కూడా నిమిత్త మాత్రులైన మానవులే. మానవులకు ఉండే కోరికలు వారికి కూడా ఉండేవి. మరియు అనుమతించిన రీతి ద్వారా తమ శారీరిక వాంచలను (లెగింక కోరికలను) కూడా తీరుకునేవారు. అందుకే హ।జత్ ముహమ్మద్

సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారిని ఇటువంటి అరం పరం లేని వాఖ్యలతో అవమానకరంగా మాటాడడం ఏమాత్రం సరికాదు.

పైన పేర్కొన్న ఆయత్ నికాహ్ యొక్క ప్రాముఖ్యతను చాటుతుంది మరియు నికాహ్ చేసుకోకుండా జీవితం గడపడాన్ని నిరాకరిస్తుంది. ఎందుకంటే నికాహ్, ప్రవక్తల యొక్క సున్నత్ అంటే వారి ఆచరణ. ఈ విషయాన్నే పైన పేర్కొన్న ఆయత్‌లో వివరించబడి ఉంది. ఇంతేకాక నికాహ్ చేసుకోవడం యొక్ ప్రాముఖ్యతను వివరిస్తూ చాలా హదీసులు పేర్కొనబడ్డాయి.

(అల్ జామిఉల్ ఖుర్ఆన్: 231/5)

ఖుర్ఆన్‌లో మరొకచోట అల్లాహ్ తన ఆదేశాలను తూ.చా తప్పకుండా పాటించే పుణ్యాత్ములైన దాసుల యొక్ సుగుణాలను ప్రస్తావిస్తూ ఇలా ప్రవచించారు.

وَالَّذِينَ يَقُولُونَ رَبَّنَا هَبْ لَنَا مِنْ أَزْوَاجِنَا
وَذُرِّيَّاتِنَا قُرَّةَ أَعْيُنٍ وَاجْعَلْنَا لِلْمُتَّقِينَ إِمَامًا ﴿٧٤﴾

వల్లజీన యక్తూలూన రొబ్బనా హబ్ లనా మిన్ అజ్వాజినా వ జుర్రియ్యాతినా కుర్రత అత్తయునివ్ వజ్అల్నా లిల్ ముత్తకీన ఇమామ' అంటే 'మరియు వారు, ఎవరైతే ఇలా ప్రార్థిస్తారో, ఓ మా యొక్క ప్రభువా! మాకు, మా భార్యలను మరియు పిల్లల తరుపు నుండి (మా యొక్క) కళ్ళను చల్లగా ఉండే భాగ్యాన్ని ప్రసాదించు, మరియు మమ్ములను దైవ భీతి కలవారి నాయకునిగా చేయ్యి (అంటే అందరికంటే ఎక్కువ దైవభీత్తి కలవానిగా చేయి). (సూరతుల్ ఫుర్ఖాన్: 74)

అంటే మా వంశంలో జన్మించేవారిని మీ యొక్క విధేయులై ఉండేలా దీవించు. ఎప్పుడైతే ఇంటిల్లిపాది అల్లాహ్ యొక్క విధేయులై జీవితాన్ని గడుపుతుందో, కచ్చితంగా ఆ ఇంటిల్లిపాది వల్ల కళ్ళు చల్లబడతాయి. మరియు ఇతడు ఆ ఇంటి పెద అయినందువల దెవభీతి కలవారి నాయకునిగా పరిగణించబడుతాడు.

ఒకరకంగా చెప్పాలంటే, పవిత్ర ఖుర్ఆన్‌లో అల్లాహ్ తఆలా అటువంటి ప్రవక్తల గురించే ప్రస్తావించారు ఎవరైతే పెళ్ళి చేసుకుని బిడ్డలు కలిగి ఉన్నారో, ఇద్దరు తప్ప. ఒకరు యహ్యా అలైహిస్సలామ్ గారు. వారు పెళ్ళి చేసుకున్నారు గానీ భార్యతో సంభోగం చేయలేదు. ఎందుకంటే వారికి ఇవ్వబడిన ధర్మంలో అలా చేయడమే సరియైనదిగా పేర్కొనబడినది. ఇలా చేయడం వలన వారు ఎప్పుడూ అల్లాహ్ యొక్క భయభక్తులు కలిగి ఉండేవారు. రెండొవవారు హజ్రత్ ఈసా అలైహిస్సలామ్ గారు. వారు పెళ్ళి అయితే చేసుకోలేదు గానీ, ప్రళయానికి దగ్గరలో వారు రెండవ సారి ఇహలోకానికి వచ్చినప్పుడు పెళ్ళి చేసుకోవడమే కాక తదాారా పిలలు కూడా పుడతారని హదీసులలో పేరొనబడి ఉంది. (వలాహు అత్‌లమ్)

దర్సె ఖుర్‌ఆన్

ముఫ్తీ ముహమ్మద్ తకీ ఉస్మానీ సాహబ్

సూరతుల్ అఅ్‌లా سُورَةُ الأَعْلَى

యె సూరత్ మక్కీ హై ఔర్ ఉస్ మెం 19 ఆయతేం ఔర్ 1 రుకూ హై.

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ ○

బిస్ మిలాహిర్ రెహ్‌మాన్ నిరహీమ్ షురూ అల్లాహ్ కె నామ్ సె జొ సబ్ పర్ మెహెర్‌బాన్ హై. బహుత్ మెహెర్‌బాన్ హై

سَبِّحِ اسْمَ رَبِّكَ الْأَعْلَى ①

1. సబ్బిహిస్మ రొబ్బికల్ అఅ్‌లా అప్నె పర్‌వర్ దిగార్ కీ తస్‌బీహ్ కరొ. జిస్ కీ షాన్ సబ్ సె ఊంచీ హై

الَّذِي خَلَقَ فَسَوّٰى ②

2. అలజీ ఖలక ప సవ్వా జిస్ నె సబ్ కుచ్ పెదా కియా. ఔర్ ఠీక్ ఠీక్ బనాయా

وَالَّذِي قَدَّرَ فَهَدٰى ③

3. వలజీ కదర ప హదా ఔర్ జిస్ నె హర్ చీజ్ కొ ఏక్ ఖాస్ అందాజ్ దియా, ఫిర్ రాస్తా బతాయా (1)

(1) అల్లాహ్ తఆలా నె కాయినాత్ కీ హర్ చీజ్ ఏక్ ఖాస్ అందాజ్ సె బనాయి హై. ఫిర్ హర్ ఏక్ కొ ఉస్ కె మునాసిబ్ దునియా మెం రహెనె కా తరీకా బీ బతా దియా హై.

وَالَّذِي أَخْرَجَ الْمَرْعٰى ④

4. వలజీ అఖ్‌రజల్ మర్‌ఆ ఔర్ జిస్ నె సబ్జ్ చారా (జమీన్ సె) నికాలా

فَجَعَلَهُ غُثَاءً أَحْوٰى ⑤

5. ఫజఅలహూ గుస్సాఅన్ అహ్‌వా ఫిర్ ఉసె కాలె రంగ్ కా కోడా బనా దియా (2)

(2) ఇషారా ఉస్ తరఫ్ హై కె ఇస్ దునియా మెం హర్ చీజ్ అల్లాహ్ తఆలా నె ఐసీ బనాయి హై కె కుచ్ అర్‌సె అపీ బహార్ దిఖానె కె బాద్ వొ బద్ షకల్ ఔర్ పిర్ పనా హొతా జాతీ హై.

سَنُقْرِئُكَ فَلَا تَنْسٰٓى ۙ

6. స నుక్‌రివుక వలా తన్‌సా (ఐ ప్రైగంబర్!) హమ్ తుమె పడాయేగె. పిర్ తుమ్ బోలోగె నహీ

اِلَّا مَا شَآءَ اللّٰهُ ؕ اِنَّهٗ يَعْلَمُ الْجَهْرَ وَمَا يَخْفٰى ۙ

7. ఇల్లా మాషా అల్లాహ్. ఇన్నహూ యత్‌లముల్ జహ్‌ర వమా యఖ్‌పా. సివాయె ఉస్ కె జిసె అల్లాహ్ చాహె (3) యకీన్ రఖో! ఓ ఖులీ హువీ చీజోం కొ భీ జాన్తా హై. ఔర్ ఉన్ చీజోం కొ భీ జొ ఛుపీ హువీ హైం

(3) ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ కొ ఫికర్ రెహెతీ థీ కె కహీం ఆప్ ఖుర్‌ఆనె కరీమ్ కా కుఛ్ హిస్సా భూల్ న జాయె. అల్లాహ్ తఆలా నె ఇస్ ఆయత్ మెం ఇత్మినాన్ కర్దియా కె హమ్ ఆప్ కొ భూల్నె నహీం దేంగె. అల్బత్తా అల్లాహ్ తఆలా జిన్ ఎహ్‌కామ్ కొ మన్‌సూఖ్ కరా, హీ చాహెగా ఉనెం ఆప్ బూల్ సకె హైం–జైసా కె సూరహ్ బకరహ్ (106/2) మెం గుజా హె.

وَنُيَسِّرُكَ لِلْيُسْرٰى ۚ

8. వ నుయసిరుక లిల్ యుస్‌రా ఔర్ హమ్ తుమ్హె ఆసాన్ షరియత్ (పర్ చెలె కేలియె) సహూలత్ దేంగె (4)

(4) అల్లాహ్ తఆలా నె ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ కొ జొ షరియత్ అతా ఫర్మాయి హై వొ బజాతె ఖుద్ ఆసాన్ హె. పిర్ మజీద్ తసలీ దీ గయీ హె కె హమ్ ఉస్ పర్ చెలె కొ బీ ఆప్ కేలియె ఆసాన్ కర్ దేంగె.

فَذَكِّرْ اِنْ نَّفَعَتِ الذِّكْرٰى ۘ

9. వ జకిర్ ఇన వఅతిజ్ జిక్‌రా లిహాజా తుమ్ నసీహత్ కియె జావొ. అగర్ నసీహత్ కా పాయిదా హొ

سَيَذَّكَّرُ مَنْ يَّخْشٰى ۙ

10. స యజకరు మయ్‌ం యఖ్‌షా జిస్ కె దిల్ మెం అల్లాహ్ కా ఖౌఫ్ హొ గయా. వొ నసీహత్ మానేగా

وَيَتَجَنَّبُهَا الْاَشْقَى ۙ

11. వ యత జనుబుహల్ అష్‌కా ఔర్ ఉస్ సె దూర్ వొ రహేగా జొ బడా బద్ బఖ్ హొగా

الَّذِيْ يَصْلَى النَّارَ الْكُبْرٰى ۝

12. అలజీ యస్‌లన్ నారల్ కుబ్‌రా జొ సబ్ సె బడీ ఆగ్ మెఁ దాఖిల్ హొఁగా

ثُمَّ لَا يَمُوْتُ فِيْهَا وَلَا يَحْيٰى ۝

13. సుమ్మ లా యమూతు ఫీహా వలా యహ్‌యా పిర్ ఉస్ ఆగ్ మెఁ న మరేగా. ఔర్ న జీయె గా (5)

(5) యానీ జిందా రెహెనె కా కోయీ ఆరామ్ ఉసె హాసిల్ నహీఁ హొఁగా

قَدْ اَفْلَحَ مَنْ تَزَكّٰى ۝

14. కద్ అఫ్‌లహ మన్ఁ తజకా ఫలాహ్ ఉస్ నె పాయీ హె జిస్ నె పాకీజగీ ఇఖియార్ కీ

وَذَكَرَ اسْمَ رَبِّهٖ فَصَلّٰى ۝

15. వజకరస్మ రొబిహీ వసొలా ఔర్ అప్నె పర్‌వర్ దిగార్ కా నామ్ లియా ఔర్ నమాజ్ పఢీ

بَلْ تُؤْثِرُوْنَ الْحَيٰوةَ الدُّنْيَا ۝

16. బల్ తుఅర్‌సిరూనల్ హయాతద్ దునియా లేకిన్ తుమ్ లోగ్ దునయవీ జిందగీ కొ ముకదమ్ రఖె హొ

وَالْاٰخِرَةُ خَيْرٌ وَّاَبْقٰى ۝

17. వల్ ఆఖిరతు ఖెరుఁ వ అబ్‌కా హాలాఁకె, ఆఖిరత్ జ్యాదా బెహతర్ ఔర్ కహీఁ జ్యాదా పాయెదార్ హె

اِنَّ هٰذَا لَفِي الصُّحُفِ الْاُوْلٰى ۝

18. ఇన హాజా లపిస్ సుహుపిల్ ఊలా యె బాత్ యకీనన్ పిచె (ఆస్మానీ) సహీఫోఁ మెఁ బీ దర్ హె

صُحُفِ اِبْرٰهِيْمَ وَمُوْسٰى ۝

19. సుహుపి ఇబాహీమ వ మూసా ఇబాహీమ్ వ మూసా కె సహీపియోఁ మె.

అకాయిదె ఇస్లాం

ఖుర్‌ఆన్ ఔర్ హదీస్ కె రోషనీ మెఁ

మౌలానా ముహమ్మద్ అబ్దుల్ ఖవీ

దీగర్ పిరకోఁ కె బారె మెఁ హమారా అకీదా హె కె

ఈసాయీ

క్రిస్టియన్ లోగ్ నబియోఁ కీ తౌహీన్ కర్నె, తీన్ ఖుదా మాన్‌నె ఆవుర్ హమారె నబీ హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లమ్, ఉన్ పర్ నాజిల్ షుదా ఖుర్‌ఆన్ మజీద్ కొ న మాన్‌నె ఆవుర్ ఉన్‌కా ఇన్‌కార్ కరెఁ కీ వజహ్ సె కాపిర్ హెఁ. ఖుర్‌ఆన్ కరీమ్ నె ఇన్ కె కుఫ్ర్ కొ వాజెహ్ తౌర్ పర్ బయాన్ కర్‌దియా హై. మగర్ వొహ్ అప్నె హీ కొ సచ్చా బతాతే హువె సారీ దునియా మె అప్నె మజ్‌హబ్ కీ తబ్లీగ్ కర్తె రెహెతే హైఁ. హమారె ముల్క్ మె భీ హర్ జగహ్ ఉనకె చర్చ్ బనే హువే హై. ఆవుర్ జాహిలోఁ సె లే కర్ తాలీమీ ఆఫ్తా లోగోఁ తక్, దిహాతోఁ సె లేకర్ షెహరోఁ తక్ ముఖ్తలిఫ్ తరీకోఁ సె ముసల్మానోఁ ఆవుర్ దూస్రీ కౌమోఁ కొ అప్నె మజ్‌హబ్ మె మిలానే కీ కోషిష్ కర్ రహేఁ హై. ముఖ్తలిఫ్ ఫాయిదోఁ కా లాలచ్ దే రహేఁ హైఁ. మాల్ భీ ఖర్చ్ కర్ రహే హైఁ. ముసల్మానోఁ కొ చాహియె హై కె ఈసాయియోఁ సె అప్నె కొ హర్ తరహ్ దూర్ రఖేఁ. న ఉన్‌కీ బాత్ సునె, న ఉన్ సె కోయీ మదద్ హాసిల్ కరె, ఆవుర్ న ఉన్‌కె స్కూలోఁ ఆవుర్ కాలేజోఁ మె అప్నె బచోఁన్ కొ పడాయె. కూఁ కె ఈమాన్ కీ హిపాజత్ సబ్ సె ఎహెమ్ చీజ్ హె.

కాదియానీ

జొ ఖుద్ కొ ఎహ్మదీ భీ కెహెతే హైఁ, వొహ్ హమారె నబీ సలలాహు అలెహి వసల్లమ్ కె ఆఖరీ నబీ హొనే కె మున్‌కిర్ హై. ఆప్ కె బాద్ మిర్జా గులామ్ ఎహ్మద్ కాదియానీ జైసె బద్ కిర్‌దార్ ఆద్మీ కొ నబీ మాన్‌తే హైఁ. ఉస్ పర్ వహీ ఆనే కె కాయిల్ హై. అంబియా కీ తౌహీన్ కర్తే హైఁ. ఖుర్‌ఆన్ కరీమ్ కీ ఆయాత్ కీ గలత్ తావీల్ కర్తే హైఁ. మిర్జా కొ న మాన్‌నె వాలోఁ కొ కాఫిర్ కరార్ దేతే హె. ఎ సబ్ బాతే ఉన్ కీ కితాబోఁ మె మౌజూద్ హె. ముఖసర్ యె హె కె వొ

ఇస్లాం సె హట్ కర్ ఏక్ ఫర్జీ ఇస్లాం ఔర్ నబీ ఎ కరీమ్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ కొ ఛోడ్ కర్ ఏక్ ఝూటే నబీ కె కాయిల్ హైఁ. ఉన్ లోగోఁ సె ముసల్మానో కొ కిసీ భీ కిసమ్ కీ తాల్లుకాత్ రఖ్నా హరామ్ హై. ఉన్ కా సమాజీ బాయ్ కాట్ కర్నా జరూరీ హై. అగర్ అప్నీ ఈమాన్ కీ హిఫాజత్ ఔర్ కయామత్ మె హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ కీ షిపాఅత్ చాహే హెఁ తొ అపె కొ కాదియానియోఁ కీ చావ్ఁ సె బీ బచాకె రఖియె.

ఎహొలె ఖుర్ఆన్

ఎ దర్ అసల్ ముస్కిరీనె హదీస్ కీ జమాఅత్ హై. ఉన్ కా బునియాదీ అకీదా యె హై కె సిర్ఫ్ ఖుర్ఆన్ కానూన్ ఎ ఇస్లాం హై ఆవుర్ ఇసీ పర్ అమల్ జరూరీ హై. హదీసోఁ పర్ అమల్ కర్నా నబీ కె పర్దా ఫర్మానే కె బాద్ యా తొ జరూరీ నహీఁ రహా య జరూరీ హై తొ భీ చూఁకె ఉన్ కా మెహ్ఫూజ్ హెూనా గైర్ యకీనీ హై, ఇస్ లియె అబ్ ఉన్ పర్ అమల్ నహీఁ కియా జా సక్తా. ఇసీ లియె యె లోగ్ హదీసోఁ మెఁ జబర్దస్తీ కా టకరావ్ నికాల్ కర్ యా ముహద్దిసీన్ కీ తన్కీదోఁ కా సహారా లేకర్ యె తఅస్సుర్ దేనా చాహ్తేఁ హైఁ కె హదీసేఁ కాబిలె ఏతెమాద్ నహీఁ హైఁ. ఇస్ లియె సిర్ఫ్ ఖుర్ఆన్ పర్ అమల్ కర్ లేనా కాఫీ హై. యె ఫిర్కా భీ బ ఇజ్మాయె ఉమ్మత్ ఖారిజె ఇస్లాం హె. ఉన్ సె తాలుకాత్ హరామ్ ఔర్ నా జాయెజ్ హె.

Contd. from Pg.No: 36

కొ నౌజుబిల్లాహ్, ఏక్ కామియాబ్ లీడర్ కీ హైసియత్ సె పసంద్ కియా థా. జబ్ ఉన్హోఁ నె కితాబ్ ముహమ్మద్ అలీ జౌహర్ కె పాస్ తబ్సిరె కేలియె భేజీ తొ ఉన్హోఁ నె ఉస్ కితాబ్ కీ బాజ్ ఖూబియోఁ కా ఎహొతెరాఫ్ కర్నె కె బాద్ ఇస్ గుస్తాఖీ పర్ షదీద్ తన్కీద్ కీ. ఉస్ మెఁ ఆప్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ కె లీడర్ కె బజాయె సచ్చె నబీ హెూనె కె సుబూత్ కె తౌర్ పర్ యె భీ లిఖా కె 'ఫరేబ్ బాహర్ వాలోఁ కొ దియా జా సక్తా హై. బనావటీ సె కామ్ లియా జా సక్తా హై. మగర్ యహాఁ హాల్ యె హై కె (దావాయె నబూవ్వత్ కీ తజ్దీక్) కర్నె వాలె ఔర్ తసల్లీ దేనెవాలె సబ్ సె పెహెలె వహీ థె జొ ముహ్రిమానె రాజ్ థె. సోచ్నా చాహియె కె) కమ్ అజ్ కమ్ యె హస్తీ తొ చాల్ బాజియోఁ సె పాక్ ఔర్ బాలా తర్ థీ".

(ముహమ్మద్ అలీ జౌహర్ డెరీ: 35) Contd. on Pg.No: 19

జికిరె హబీబ్ (సల్లల్లాహు అలైహి వసల్లమ్)

సరఁరె ఆలమ్ సయ్యిదినా ముహమ్మద్ సల్లల్లాహు అలెహి వసలమ్ కా ముఖసర్ ఔర్ ఆసాన్ తజ్కిరహ్

మౌలానా ముహమ్మద్ అబుల్ ఖవీ

ఖుల్కె అజీమ్ కె హామిల్

యె మస్రూఫియాత్ కిస్ నొయియత్ కీ థీ ఇన్ కా అందాజా హజ్రతె ఖదీజా రజియల్లాహు అన్హా కె ఇన్ కలిమాత్ సె బ ఆసానీ హెూ సక్తా హై జొ ఉన్హొఁ నె పెహెలీ వహీ కె నుజూల్ కె బాద్ ఆప్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ కీ బేచైనీ ఔర్ ఫికర్ మందీ కొ దేఖ్ కర్ బతౌరె తసల్లీ కె అర్జ్ కియా థా, "అల్లాహ్ కీ కసమ్! అల్లాహ్ పాక్ ఆప్ కొ హర్ గిజ్ జాయె నహీఁ ఫర్మావెగా, క్యోఁకె ఆప్ రిష్తె దారోఁ కె సాథ్ సిలా రెహెమీ కర్తె హైఁ, మక్రూజోఁ ఔర్ హాజత్ మందోఁ కా భోజ్ ఉఠాతె హైఁ, నాదారోఁ కీ ఖబర్ గీరీ ఫర్మాతె హైఁ, యతీమోఁ ఔర్ బేవావోఁ కీ మదద్ ఫర్మాతె హైఁ, ఔర్ మెహెమానోఁ కీ జియాఫత్ వ ఇక్రామ్ కర్తె హైఁ వగైరా". జాహిర్ హై కె యె ఏక్ ఆధ్ మౌకె కీ బాత్ హెూతీ తొ హజ్రతె ఖదీజా రజియల్లాహు తఆలా అన్హా ఇన& సిఫాత్ కొ బతౌర్ ఆప్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ కీ ఆదత్ వ సీరత్ కె బయాన్ న కర్తీ. ఫిర్ యె భీ గౌర్ కర్నె కీ బాత్ హై కె ఘర్ మెఁ రెహెనె వాలీ బీవీ కీ యె షహాదత్ హై తొ బాహర్ రెహెనె వాలె లోగ్ ఆప్ కీ ఇన్ సిఫాత్ సె కిస్ కదర్ వాకిఫ్ న థె హెూఁగె.

మౌలానా అబ్దుల్ మాజిద్ దరియాబాదీ రెహ్మతుల్లాహి అలైహ్ నె అప్నీ దెహొరియ్యత్ కె దౌర్ మెఁ ఏక్ కితాబ్ 'సైకాలజీ ఆఫ్ లీడర్ షిప్' కె ఉన్వాన్ పర్ లిఖీ థీ. ఉస్ మెఁ హాజత్ నబీ ఎ కరీమ్ సలలాహు అలెహి వసలమ్ Contd. on Pg.No: 35

Printed, Published and Owned by Mohd Abdul Qavi, 17-1-391/M/13, Khaja Bagh, Saidabad Colony, Hyderabad - 59
Published from Idara Ashraful Uloom Trust, 17-1-391/M/13, Khaja Bagh, Saidabad, Hyderabad - 59
Printed at Printline Printers, 3-6-753/1, Himayath Nagar, Hyderabad - 29
Editor: Mohammed Omar Farooq